


రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ
తెలంగాణ, హైదరాబాదు.





Free

# తేనెపలుకులు -5

# తెలుగు వాచకం

## ఐదో తరగతి

(ఇతర మాధ్యమాలవారి కోసం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

SCERT TELANGANA

బొమ్మలు చూసి కథ చెప్పండి, రాయండి.













# ఎందుకని?



కోయిల పాడేదెందుకని? పాటలు బాగా పాడమని.

కోడి కూసేదెందుకని? వేకువ జామున లేవమని.





నెమలి ఆడేదెందుకని? ఆనందంగా ఉండమని.


ఉడుత గంతులు ఎందుకని? చింతలు లేక మెలగమని.





పావురం చెప్పేదేమిటని? శాంతిని ఎప్పుడూ కోరమని.

తాబేలు చెప్పేదేమిటని? తొందరపాటు తగదని.





సాలీడు చెప్పేదేమిటని? పట్టుదలగ పైకెదగమని.

కుందేలు చెప్పేదేమిటని? ఖుషీఖుషీగా ఉండమని.





ఒంటెలు చెప్పేదేమిటని? ఒంటరితనం వీడమని.

చేపలు చెప్పేదేమిటని? చురుకుగా ఎప్పుడు ఉండమని.



SCERT TELANGANA

# తేనెపలుకులు - 5

## తెలుగు వాచకం (ఇతర మాధ్యమాలవారి కోసం)

## ఐదో తరగతి


**సంపాదకమండలి**

**డా॥ నందిని సిధారెడ్డి,** పూర్వ అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమీ, హైదరాబాద్.

**శ్రీ దేశపతి శ్రీనివాస్,** ప్రత్యేకాధికారి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**ఆచార్య బన్న అయిలయ్య** ప్రధానాచార్యులు, యూనివర్సిటి ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యాకళాశాల, వరంగల్.

**సమన్వయం, విషయనిపుణులు**

**శ్రీమతి తహసీన్ సుల్తానా,**
ప్రొఫెసర్,
భాషావిభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

**శ్రీ సువర్ణ వినాయక్,**
ప్రధానోపాధ్యాయుడు, తెలుగు కో-ఆర్డినేటర్,
ఎస్.సి.ఇ.ఆర్.టి.,
తెలంగాణ.

**చిత్రాలు : బి. కిషోర్ కుమార్,** ఉపాధ్యాయుడు, ఊట్కూరు, నిడమనూరు (మం.), నల్లగొండ జిల్లా.

**పాఠ్యపుస్తక ప్రచురణ సమితి**

**శ్రీమతి ఎ. శ్రీదేవసేన,** ఐ.ఎ.ఎస్.,
సంచాలకులు,
పాఠశాల విద్యాశాఖ,
తెలంగాణ.

**శ్రీమతి ఎం. రాధారెడ్డి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**శ్రీ ఎస్. శ్రీనివాసాచారి**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం,
తెలంగాణ, హైదరాబాద్.


SCERT TELANGANA

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"

**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2022-23

© Government of Telangana, Hyderabad.

*New Edition*
*First Published 2022*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2022-23**

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

SCERT TELANGANA

# ముందుమాట

తెలంగాణలో తెలుగు మాతృభాషగా కలిగినవారితోపాటు ఉర్దూ, కన్నడం, మరాఠి, బెంగాలీ, తమిళంతో పాటు గిరిజన భాషలు మాతృభాషగాగల వారు నివసిస్తున్నారు. వీరందరూ తెలుగును నేర్చుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం తెలుగును తప్పనిసరి బోధనాంశంగా నేర్పాలని 2018 మార్చిలో చట్టాన్ని చేసింది. 2018-19 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలుగును విధిగా బోధించడం కోసం ఇతర మాధ్యమాలకు చెందిన, ఇతర మాతృభాషల విద్యార్థుల కోసం సరళమైన తెలుగువాచకాలను 'తేనెపలుకులు' పేరుతో ప్రభుత్వం పక్షాన రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ తెలుగు వాచకాలను దశలవారీగా రూపొందించింది. ఈ నిర్ణయాల అమలులో భాగంగా 2018-19 విద్యా సంవత్సరం కోసం ఒకటో తరగతికి, 2019-20 విద్యా సంవత్సరం కోసం రెండో తరగతికి, 2020-21 విద్యాసంవత్సరం కోసం మూడో తరగతికి, 2021-22 విద్యాసంవత్సరం కోసం 4వ తరగతికి, 2022-23 విద్యాసంవత్సరం కోసం 5వ తరగతికి 'తేనె పలుకులు-5' ను రూపొందించింది.

ప్రాథమిక స్థాయిలో పిల్లలు వారి వారి మాతృభాషా సామర్థ్యాలతో పాఠశాలల్లోకి ప్రవేశిస్తున్నారు. వీరికి మొదట తెలుగు భాషను పరిచయం చేయాలి, అనగా భాషను విని అర్థం చేసుకోవడం, మాట్లాడడం, ఆ తదుపరి చదువడం నేర్పి, రాయడం నేర్పాల్సి ఉంటుంది. 3వ తరగతి వరకు వీటిని పెంపొందించే విధంగా వాచకాలను రూపొందించింది. దీనికి కొనసాగింపుగా 5వ తరగతి వాచకాన్ని రూపొందించింది. వాచకంలో మొత్తం 10 పాఠాలు ఉన్నాయి. వీటిలో మొదటి మూడు పాఠాలు పునశ్చరణ కోసం ఉద్దేశించినవి. వీటిని అభ్యాసం చేయడం ద్వారా విద్యార్థులు చదువడం, రాయడం చేయగలుగుతారు. వీటితోపాటు మిగతా పాఠాలను పర్యావరణం, నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక స్పృహ, దర్శనీయ స్థలం, హాస్యం, తెలంగాణ కళలు, సంస్కృతి, దానగుణం అనే ఇతివృత్తాల ఆధారంగా రూపొందించింది. ఇవి గేయం, పద్యం, వ్యాసం, కథ, గేయకథ, సంభాషణ మొదలగు ప్రక్రియల్లో ఉన్నాయి. ప్రతి పాఠం చివర భాషాసామర్థ్యాలకు అనుగుణంగా అభ్యాసాలు ఉన్నాయి.

ఐదో తరగతి పూర్తయ్యేసరికి విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాల జాబితా ఈ వాచకం మొదట ఉంది. ఇది ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మార్గదర్శిగా ఉంటుంది. ఉపాధ్యాయులు ఈ వాచకాన్ని అర్థవంతంగా, సమర్థంగా ఉపయోగించడానికి వీలుగా 'ఉపాధ్యాయులకు సూచనలు' ఉన్నాయి. నాలుగో తరగతి పిల్లలు సంవత్సరాంతానికి తెలుగును విని అర్థం చేసుకోవడం, చదువడం, రాయడం చేయగలగాలి. గేయాలు, పొడుపు కథలు, చిన్న కథలు మొదలగువాటిని చదివి అర్థంచేసుకోగలగాలి. తెలిసిన వాటి గురించి సొంతంగా రాయగలగాలి. వీటిని సాధించడానికి ప్రతి పాఠంలోను వినడం, మాట్లాడడం, చదువడం, రాయడం, పదజాలం, భాషను గురించి తెలుసుకొందాం, సృజనాత్మకత అనే పేర్లతో అభ్యాసాలు ఉన్నాయి.

మాతృభాషను బోధించటంకన్నా పిల్లలకు ద్వితీయభాష నేర్పడంలో ఉపాధ్యాయుల బాధ్యత మరింత ఎక్కువ. కాబట్టి తప్పనిసరిగా పిల్లలచేత విరివిగా మాట్లాడిస్తూ, అవసరమైన బోధనాభ్యసన సామగ్రిని వినియోగించి వీలైనంతమేరకు వాళ్ల మాతృభాషతో అన్వయిస్తూ అర్థమయ్యేట్లు, స్వేచ్ఛగా మాట్లాడుటకు తెలుగు భాషావాతావరణాన్ని కల్పించాలి. అందుబాటులోని బాలసాహిత్యాన్ని పిల్లలచేత చదివించాలి.

ఈ పాఠ్యపుస్తక రూపకల్పనలో పాల్గొన్న సంపాదకమండలి సభ్యులకు ధన్యవాదాలు. దీని రూపకల్పనలో విషయనిపుణులుగా సేవలందించిన భాషావిభాగ సభ్యులకు, పాల్గొన్న ఉపాధ్యాయులు, చిత్రకారులు, డి.టి.పి., లేఔట్ చేసిన వారికి అభినందనలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్తు అభ్యసనానికి అవసరమైన సామర్థ్యాలను పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 31-03-2022
స్థలం : హైదరాబాద్.

సంచాలకులు
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.

SCERT TELANGANA

# ఉపాధ్యాయులకు సూచనలు

- ఈ వాచకాన్ని సమర్థంగా వినియోగించడానికి **"ముందుమాట, పాఠ్యపుస్తకం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలను"** తప్పనిసరిగా చదవాలి.
- వర్ణమాల, గుణింతాలు, ఒత్తులు, వాక్యనిర్మాణం వంటి వాటి పునశ్చరణ కోసం ప్రారంభంలోని 3 పాఠాలలో అభ్యాసాలున్నాయి. వాటిని తప్పకుండా విద్యార్థులతో చేయించాలి. మొదటి మూడు పాఠాలు పూర్తయ్యేసరికి విద్యార్థులందరూ తప్పనిసరిగా చదువడం, రాయడం చేయగలుగుతారు.
- ప్రతీ పాఠం చిత్రంతో ప్రారంభమవుతుంది. సూక్తితో ముగుస్తుంది. ప్రతి పాఠానికి సగటున 15 పీరియళ్ళు అవసరమవుతాయి.
- పాఠం ప్రారంభంలోని 'కింది బొమ్మను చూడండి, మాట్లాడండి, విద్యార్థులకు సూచనల్లో ఇచ్చిన అర్థసంగ్రహణ కృత్యాల'కు కలిపి రెండు పీరియళ్ళను వినియోగించుకోవాలి.
- పాఠ్యాంశ విషయంపై చర్చించి అవగాహన కల్పించడానికి పాఠంలోని విషయం నిడివిని బట్టి 2 నుండి 3 పీరియళ్ళ వరకు కేటాయించుకోవాలి. పాఠంలోని విషయం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి చర్చాపద్ధతి, ప్రశ్నోత్తర పద్ధతి, కథాకథనం, ప్రదర్శనా పద్ధతి, నాటకీకరణ వంటి పద్ధతులను ఆయాపాఠాల స్వభావాన్నిబట్టి ఉపయోగించాలి.
- **'ఇవిచేయండి'**లో ఇచ్చిన అభ్యాసాలకు మిగతా పీరియళ్ళను వినియోగించాలి. వీటిని విద్యార్థులే సొంతంగా చేసేలా చూడాలి.
- వీటి సాధనవల్ల విద్యార్థులలో భాషా సామర్థ్యాలు పెంపొందుతాయి.
- ఉపాధ్యాయులు వార్షిక, పాఠ్య ప్రణాళికలు రూపొందించుకోవాలి. అన్ని పాఠాలను దృష్టిలో పెట్టుకొని వార్షిక ప్రణాళికను, ఒక్కో పాఠం కోసం పాఠ్య ప్రణాళికను రాసుకోవాలి.
- వార్షిక ప్రణాళికలో కింది అంశాలుంటాయి.

1) తరగతి 2) సబ్జెక్టు 3) అవసరమైన పీరియళ్ళ సంఖ్య

4) విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి సాధించాల్సిన సామర్థ్యాలు-అభ్యసన ఫలితాలు

5) మాసాలవారీగా పాఠాల విభజన

| మాసం పేరు | బోధించే పాఠం | అవసరమైన కాలాంశాలు | అవసరమైన వనరులు / సామగ్రి | నిర్వహించాల్సిన కార్యక్రమాలు / సి.సి.ఇ. |
|---|---|---|---|---|
| | | | | |

6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు 7) ప్రధానోపాధ్యాయుని సలహాలు, సూచనలు

- ఒక పాఠాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠ్యప్రణాళికను కింది విధంగా రూపొందించుకోవాలి.

1) పాఠం పేరు 2) అవసరమైన పీరియళ్ళ సంఖ్య 3) పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు

4) పీరియళ్ళ వారీగా విభజన

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధన వ్యూహం | సామగ్రి / వివరాలు | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| | | | | |

5) ఉపాధ్యాయుడి తయారీ, అదనపు సమాచారసేకరణ 6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు

- ప్రతి పీరియడ్‌లో భాషాబోధనను కింది సోపానాల ప్రకారం నిర్వహించాలి. అవి-

**I. ఉపోద్ఘాతం** : పలకరింపు, ఉన్ముఖీకరణ, శీర్షిక ప్రకటన, ఉద్దేశం, పలకరింపు లేదా పునశ్చరణ.

**II. పాఠ్యాంశబోధన చర్చ - అవగాహన** : "విద్యార్థుల బాహ్య పఠనం, ఉపాధ్యాయుల ఆదర్శ పఠనం, మౌనపఠనం, అర్థసంగ్రహణం, పాఠ్యాంశ విషయంపై చర్చ - అవగాహన, సామర్థ్యాల సాధన" లేదా "అభ్యాసాల సాధన".

**III. పిల్లల అవగాహన పరిశీలన - మూల్యాంకనం.**

- భాషాబోధనను పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయరాదు. పాఠశాల గ్రంథాలయాన్ని, అంతర్జాలాన్ని (ఇంటర్నెట్), సంచికలు, వార్తాపత్రికలు, బాలసాహిత్యం వంటివి ఉపయోగించుకునేలా చూడాలి.
- పాఠశాలలో భాషాభివృద్ధికి దోహదపడే కార్యకలాపాలు, భాషామేళాలు, భాషోత్సవాలు, బాలకవిసమ్మేళనాలు, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, వార్షికోత్సవాలు వంటివి నిర్వహించాలి.

SCERT TELANGANA

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**సువర్ణ వినాయక్,** ప్రధానోపాధ్యాయుడు,
తెలుగు కో-ఆర్డినేటర్, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ.

**కోట సుకన్య,** ఎస్.జి.టి,
ప్ర.ప్రా.పా., హమాలిబస్తీ,
ముషీరాబాద్, హైదరాబాద్.

**వురిమళ్ల సునంద,** స్కూ.అ.,
కె.వి.ఎమ్.జడ్.పి.ఎస్.ఎస్., ఆళ్ళపాడు,
బోనకల్, ఖమ్మం.

**డి. సురేఖ,** ఎస్.జి.టి,
ప్రా.పా., రామడుగు, కరీంనగర్ జిల్లా.

**పల్లెర్ల రామమోహనరావు,** స్కూ.అ.,
జి.ప.ఉ.పా. వేముల,
మూసాపేట, మహబూబ్‌నగర్.

**కటుకోజ్వల మనోహరాచారి,** ఎస్.ఎ.,
జి.ప.ఉ.పా., కోరుట్ల, జగిత్యాల జిల్లా

**కె.కె.వేంకటశర్మ,** టి.పి.,
జి.హెచ్.ఎస్., మొఘల్‌పుర నెం-1,
హైదరాబాద్.

**ఎస్. జ్యోతి,** టి.పి.,
జి.హెచ్.ఎస్.టి.డి. సింగ్,
బాబానగర్, హైదరాబాద్.

**సనా ఫాతిమా,** టి.పి.,
యం.ఎస్.క్రియేటివ్ పాఠశాల,
హైదరాబాద్.

**డా॥ గట్టు త్రివేణి,** భాషోపాధ్యాయిని,
యు.పి.ఎస్.-అంగరాజుపల్లె, మంచిర్యాల.

**సంబరాజు రవిప్రకాశ రావు,** ఎస్.జి.టి.,
ప్రా.పా., గోవిందాయిపల్లె తాండ,
కడ్తాల్, రంగారెడ్డి.

**పల్లి మాధవి,** టి.పి.,
భారతీయ విద్యాభవన్, జూబ్లిహిల్స్,
ఆత్మకూరి రామారావు పాఠశాల, హైదరాబాద్.

**కలకుంట్ల శ్రీలత,** ఉపాధ్యాయిని,
ప్రా.పా., ఆరేపల్లి, సుల్తానాబాద్ మండలం,
పెద్దపల్లి జిల్లా.

**గాజుల రవీందర్,** స్కూ.అ.,
జి.హెచ్.ఎస్, కార్ఖానగడ్డ, కరీంనగర్.

**ఎల్.ఎం.ప్రసాద్,** తె.ప.,
సి.పి.ఎల్. అంబర్‌పేట్, హైదరాబాద్.

**డా॥ వొజ్జల శరత్‌బాబు,** ఎస్.ఎ.,
ప్ర.ఉ.పా., రాజ్‌భవన్,
హైదరాబాద్.

**అవుసుల భానుప్రకాశ్,** స్కూ.అ.,
జి.ప.ఉ.పా., లోనికలాన్,
మునిపల్లి మండలం, సంగారెడ్డి

**చక్రవర్తుల శ్రీనివాస్,** టి.పి.,
జడ్.పి.హెచ్.ఎస్., చర్లపల్లి,
వరంగల్ రూరల్.

**ముఖచిత్రం, డి.టి.పి., లే ఔటు & డిజైనింగ్ : ప్రతిమ పాతూరి,** హైదరాబాద్.

SCERT TELANGANA

# వందేమాతరం

– బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం, వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

# జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

# ప్రతిజ్ఞ

– పైడిమర్రి వేంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

SCERT TELANGANA

# విషయ సూచిక


| క్ర.సం. | పాఠం పేరు | ఇతివృత్తం | ప్రక్రియ | మాసం | పుట |
|---|---|---|---|---|---|
| 1 | పందెం | విలువలు | గేయకథ | జూన్ | 1 |
| 2 | సమైక్య భారతి | దేశభక్తి | గేయం | జూలై | 12 |
| 3 | రెక్కల ఏనుగు | హాస్యం | కథ | ఆగస్టు | 24 |
| 4 | పరిశుభ్రత | సామాజిక స్పృహ | సంభాషణ | సెప్టెంబర్ | 38 |
| 5 | నిర్మల్ బొమ్మలు | తెలంగాణ కళలు | ఆత్మకథ | అక్టోబర్ | 47 |
| 6 | శతక పద్యాలు | నైతిక విలువలు | పద్యం | నవంబర్ | 56 |
| 7 | సంక్రాంతి సందేశం | సంస్కృతి | గేయం | డిసెంబర్ | 64 |
| 8 | కనువిప్పు | పర్యావరణ పరిరక్షణ | కథ | జనవరి | 70 |
| 9 | రామప్ప | దర్శనీయ స్థలం | కథనం | ఫిబ్రవరి | 78 |
| 10 | శిబి చక్రవర్తి | దానగుణం | ఇతిహాసకథ | ఫిబ్రవరి | 86 |
| | పదాలు - అర్థాలు | | | | 94 |


SCERT TELANGANA

# 5వ తరగతి - సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాలు

## I. వినడం - ఆలోచించి మాట్లాడడం

- విద్యార్థులు తమకు పరిచితమైన అంశాలు, గేయాలు, పాటలు, కథలను విని అర్థం చేసుకోవాలి.
- పరిచిత అంశాలు, సన్నివేశాలకు చెందిన ప్రశ్నలకు జవాబులు చెప్పగలగాలి.
- తెలిసిన విషయాలను క్రమపద్ధతిలో వివరించగలగాలి.
- గేయాలు, పద్యాలను రాగంతో పాడగలగాలి.
- గేయాలు / పద్యాలు భావాలను, కథలను సొంతమాటల్లో చెప్పగలగాలి.

## II. ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

- పదాలు, వాక్యాలు, పేరాలను ధారాళంగా చదువగలగాలి, అర్థం చేసుకోగలగాలి.
- వివిధ ప్రక్రియలు అనగా కథలు, పద్యాలు, గేయాలు, సంభాషణలు, ఆత్మకథలు మొదలగువాటిని అర్థం చేసుకుంటూ చదువగలగాలి.
- అపరిచిత అంశాలను చదివి అర్థం చేసుకోగలగాలి. జవాబులు ఇవ్వగలగాలి.
- చదివిన అంశం ఆధారంగా ప్రాసపదాలు గుర్తించగలగాలి, పట్టికలు పూరించగలగాలి.
- వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, బాలసాహిత్యం వంటివాటిని చదువడం అలవాటు చేసుకోవాలి.

## III. సొంతంగా రాయడం

- పరిచిత విషయం గురించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయగలగాలి.
- తెలిసిన, విన్న, చూసిన వాటి గురించి సొంతంగా 4, 5 వాక్యాలు రాయగలగాలి.
- ఇష్టాయిష్టాలు, అభిప్రాయాలను సొంతమాటల్లో వివరించగలగాలి.

## IV. పదజాలం

- పదాలకు అర్థాలు, పదాలతో సొంతవాక్యాలను రాయగలగాలి.
- సందర్భోచితంగా పదాలకు అర్థాలను గ్రహించగలగాలి, వినియోగించగలగాలి.
- భాషాక్రీడల్లో, పదజాల నిర్మాణ కృత్యాల్లో సందర్భోచిత పదాలను చెప్పగలగాలి, రాయగలగాలి.

## V. సృజనాత్మకత

- ఊహించి కథ చెప్పడం, సంభాషణలు రాయడం, చిత్రం ఆధారంగా కథ రాయడం, పోస్టరు తయారుచేయడం, గ్రీటింగ్ కార్డు తయారుచేయడం, సూక్తులు / మంచిమాటలు రాయగలగడం, గేయాన్ని పొడిగించగలగడం వంటివి చేయగలగాలి.

## VI. భాషను గురించి తెలుసుకుందాం

- భాషాభాగాలను గుర్తించగలగాలి. ఉదాహరణలు ఇవ్వగలగాలి.
- సమాపక, అసమాపక క్రియలను గుర్తించగలగాలి.
- వాక్యాలను కలిపి రాయడం, విడదీసి రాయడం వంటివి చేయగలగాలి.
- భూత, భవిష్యత్తు, వర్తమాన కాలాలకు చెందిన వాక్యాలను గుర్తించగలగాలి.
- విభక్తి ప్రత్యయాలను గుర్తించగలగాలి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2022-23

# 1. పందెం

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.




ప్రశ్నలకు జవాబులు చెప్పండి


- పై బొమ్మలో ఎవరెవరు ఉన్నారు?
- వాళ్ళు ఏం చేస్తున్నారు?
- ఇలాంటి పందాలు మీరు ఎప్పుడైనా చూశారా? ఎటువంటి పందాన్ని చూశారు?

SCERT TELANGANA



విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
- మీ ఉపాధ్యాయిని గేయాన్ని చదువుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడుగండి. లేదా 'పదాలు-అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



కుందేలు తాబేలు – పందెమాడినవి.
లేడివలె కుందేలు – లేపింది కాలు.

చెవులు రిక్కించింది – చెట్లు దాటింది.
ఉరికింది ఊపింది – తిరిగి లేచింది.

పొదనొకటి చూచింది – పొణికె జేసింది.
తాబేలు రాదురా – గీబేలు రాదురా.

అటు యిటు చూచింది – అణగిపడుకొంది.
నిద్దురే పట్టింది – పొద్దుగుంకింది.

చల్లటి గాలికి – మెల్లగాలేచి
పోనున్న తావుకై – పోయి చూచింది.

తనకంటె ముందరే – తాబేలు జేరింది.
ఓడింది కుందేలు – మాడింది మొగము.

గెలిచింది తాబేలు – గేలిజేసింది.
ఉరుకులాడెడివారు – ఓడిపోగలరు.

ఓపికుండేవారు – ఓడరెన్నటికి
జయము తాబేలుకే –
జయము జయమంటు
జంతుజాలంబెల్ల – చప్పట్లు గొట్టెరా!

*– గంగుల శాయిరెడ్డి*



SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I. వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి. అభినయం చేయండి.

ఆ) గేయంలో కుందేలు ఎందువల్ల ఓడిపోయింది?

## II. ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) కింది వర్ణమాలను చదువండి.

**అచ్చులు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ఁ | ం | ః | |

**హల్లులు**

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | | |
| త | థ | ద | ధ | న | | | | | | |
| ప | ఫ | బ | భ | మ | | | | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష | ఱ |

SCERT TELANGANA

ఆ) 'పందెం' గేయం చదువండి. గేయంలో వర్ణమాల అక్షరాలకు '◯' చుట్టండి. వాటిని రాయండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

ఇ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు చదువండి. పదాలలోని అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.


అలమర


ఆట


ఈల



ఊయల


తడక


ఫలం


చదరంగం


పంజరం


జడ


పలక


శనగ


పింఛం


మంచం


ఝషం


హంస


అంపం

SCERT TELANGANA

## ఈ) కింది పదాలను చదవండి. గులాబి రంగు అక్షరాలను వర్ణమాలలో చూపండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| అరక | కళ | ఈత | ఊరట | ఉమ | ఖరం |
| గగనం | ఘనం | చదరం | జలజ | టంకం | కంఠం |
| డమరు | ఇల | ఢంక | గణగణ | తల | కథనం |
| గద | ధర | నగ | పవనం | ఫలకం | బలం |
| భవనం | మరక | యమ | రసం | లవంగం | శరణం |
| ఝషం | సకలం | హలం | తళతళ | క్షణం | ఱంపం |

## ఉ) గేయం చదవండి. గేయంలో కింది వాక్యాల కింద గీత గీయండి.

1) కుందేలు తాబేలు

2) ఉరికింది ఊపింది

3) అటుయిటు చూచింది

4) గెలిచింది తాబేలు

## ఊ) కింది పదాలను చదవండి.

| | | | |
|---|---|---|---|
| అటక | కనకం | తడక | వనం |
| ఆలయం | ఖరం | పథం | శతం |
| ఇల | గంప | దవనం | షండం |
| ఈదర | ఘటం | ధనం | సంత |
| ఉదయం | చదరం | నగ | హవనం |
| ఊరట | పింఛం | పడవ | కళ |
| ఎద | జలగ | ఫలకం | క్షణం |
| ఏల | ఝషం | బలపం | ఱంపం |
| ఐదవ | టంకం | భవనం | ఆనందమయం |
| ఒర | ఠవర | మర | చదరంగం ఆట |
| ఓడ | డబడబ | యమకం | వందనం |
| ఔదల | ఢంక | రచన | జలకళ |
| అందలం | కణం | లవణం | నందనవనం |

SCERT TELANGANA



## III సొంతంగా రాయడం

అ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు రాయండి.

SCERT TELANGANA

ఆ) వర్ణమాలలోని అక్షరాలతో పదాలను తయారుచేసి కింది పట్టికలో రాయండి.

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు | ఐదక్షరాల పదాలు |
|---|---|---|---|
| | | | |

### ఇ) పాఠం ఆధారంగా కింది పట్టికలోని పదాలతో వాక్యాలను రాయండి.

| | | |
|---|---|---|
| కుందేలు | లేడివలె | చేరింది |
| | అపజయం | మెల్లగా లేచింది |
| తాబేలు | గెలిచింది | గెలిచేసింది |
| | చల్లటిగాలికి | పొందింది |
| | కంటెముందు | లేపిందికాలు |

1) ______________________________

2) ______________________________

3) ______________________________

4) ______________________________

5) ______________________________

### ఈ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1) ఎవరెవరు పందెం పెట్టుకున్నారు?

______________________________

2) కుందేలు ఎట్లా పరుగెత్తింది?

______________________________

3) ముందుగా గమ్యస్థానం చేరింది ఎవరు?

______________________________

4) ఎలాంటివారు ఓడిపోతారు?

______________________________

5) తాబేలు గెలువగానే ఎవరు చప్పట్లు కొట్టారు?

______________________________

SCERT TELANGANA

## IV సృజనాత్మకత

అ) గేయ కథలో కుందేలు మళ్ళీ పరుగుపందెం పెట్టుకోవడానికి వస్తే ఈసారి ఎవరు గెలుస్తారో ఊహించి కథను చెప్పండి.

## V పదజాలం

అ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాలను రాయండి.

1) శివ, రేవాంశ్ పరుగు పందెం పెట్టుకున్నారు.

2) చీకట్లో వచ్చే శబ్దాలను రాధ చెవులు నిక్కించి వినసాగింది.

3) గీత కుక్కను చూసి భయంతో ఉరికింది.

4) దారితప్పిన లేగదూడ బాబి సాయంతో తన తావుకు చేరుకుంది.

ఆ) పాఠం ఆధారంగా ప్రాస పదాలను రాయండి.

ఉదా: లేపింది - ఊపింది

______________ ______________

______________ ______________

______________ ______________

ఇ) కింది పదాలలో ఏకవచన పదాలకు బహువచనపదాలను, బహువచన పదాలను రాయండి.

1) చెట్టు -

2) లేడి -

3) చెవి -

4) పొద -

5) కుందేలు -

6) తాబేలు -

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2022-23

ఈ) గేయంలోని వర్ణమాల అక్షరాలతో పదాలను రాయండి.

ఉదా: ఓడ

ఉ) "నందనవనం" ఈ పదం ఆధారంగా వీలయినన్ని పదాలను రాయండి.

ఊ) కింది పట్టిక చూడండి. పట్టికలోని అక్షరాలతో వీలయినన్ని పదాలను రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| అ | ళ | ఖ | జ | వం |
| ల | స | రం | పం | ద |
| మ | వ | ణం | ధ | నం |
| ర | రం | మ | అ | ర |
| పం | జ | క | ల | షం |

ఉదా : అల

ఋ) అంత్యాక్షరి :- కింది పదాలను చదువండి. అంత్యాక్షరంతో వచ్చే పదాన్ని రాయండి, కొనసాగించండి.

అలమర

రకం

కంద

SCERT TELANGANA

## VI భాషను గురించి తెలుసుకుందాం

**ముందు తరగతిలో పేర్లను తెలిపే పదాలను నామవాచకాలనీ పేరుకు బదులుగా పలికే పదాలను సర్వనామాలని తెలుసుకున్నారు కదా!**

### అ) కింది వాక్యాలను చదువండి. నామవాచక, సర్వనామ పదాలను గుర్తించండి.

1) రాజు మంచి బాలుడు. (      )

2) ఆమె పాట పాడింది. (      )

3) అతడు సినిమా చూశాడు. (      )

4) ప్రజ్ఞ బాగా చదువుతుంది. (      )

5) రేవాంశ్ చురుకైనవాడు. (      )

### ఆ) కింది నామవాచక పదాల ఆధారంగా ఖాళీలు పూరించండి.

**( చీమ, పావురం, ఆకు, చెరువు, చెట్టు )**

ఒక ______________ చెట్టు మీద నివసిస్తుండేది. చెట్టు కింద పుట్టలో ______________ నివసిస్తుండేది. రెండూ స్నేహంగా ఉండేవి. ఒక రోజు చీమ అదుపు తప్పి ______________లోని నీటిలో పడిపోయింది. పావురం అది చూసి చెట్టు మీద నుండి ______________ విసిరి చీమను కాపాడింది.

### ఇ) కింది పేరాను చదువండి. పేరాలోని నామవాచక, సర్వనామ పదాలను పట్టికలో రాయండి.

పార్వతీపురంలో రాము, సోము అనే ఇద్దరు అన్నదమ్ములు ఉండేవారు. వారు ఇతరులకు సహాయం చేసే గుణం కలవారు. వారిని ఎవరు వచ్చి సహాయం అడిగినా లేదనకుండా సాయం చేసేవారు. ఇట్లా జీవనం సాగిస్తూ వారిద్దరూ ఊరివారందరి ప్రేమాభిమానాలు చూరగొని, కీర్తిప్రతిష్ఠలు పొందారు.

| నామవాచకం | సర్వనామం |
|---|---|
| | |

SCERT TELANGANA

## VII ప్రాజెక్టుపని

ఏదైనా ఒక చిన్న కథను సేకరించండి. ఆగేయంలోని వర్ణమాల అక్షరాలను గుర్తించి రాయండి. వాటితో పదాలు తయారుచేసి తరగతి గదిలో ప్రదర్శించండి.

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | గేయాన్ని రాగయుక్తంగా పాడగలను, అభినయం చేయగలను. | ఔను / కాదు |
| 2) | వర్ణమాలలోని అక్షరాలను గుర్తించగలను, స్పష్టంగా పలుకగలను, రాయగలను. | ఔను / కాదు |
| 3) | సరళ పదాలను చదువగలను, రాయగలను. | ఔను / కాదు |
| 4) | పాఠం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు చెప్పగలను, రాయగలను. | ఔను / కాదు |
| 5) | కథను ఊహించి, పొడిగించి చెప్పగలను. | ఔను / కాదు |
| 6) | నామవాచక, సర్వనామ పదాలను గుర్తించి రాయగలను. | ఔను / కాదు |

### మంచి మాట

గెలుపోటములను సమానంగా స్వీకరించేవాడే నిజమైన ఆటగాడు.

SCERT TELANGANA

# ౨. సమైక్య భారతి

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

* పై బొమ్మలో ఎవరెవరు ఉన్నారు?
* వాళ్ళు ఏం చేస్తున్నారు?
* వాళ్ళు ఏం మాట్లాడుకుంటున్నారో ఊహించి చెప్పండి.

**విద్యార్థులకు సూచనలు**



- ☞ పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
- ☞ మీ ఉపాధ్యాయిని గేయాన్ని చదువుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.
- ☞ పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- ☞ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడుగండి. లేదా 'పదాలు-అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ ౨౦౨౨-౨౩

సమైక్య భారతి మాది
స్వతంత్ర భారతి మాది
మతాలు, కులాలు ఎన్నున్నా
జాతులు రీతులు వేరైనా
భారత మొకటే మాది
భావం ఒకటే మాది ॥సమైక్య॥

జయ జయ భారతమంటున్నప్పుడు
చైతన్యం మా అందరిదొకటే
వందేమాతర మంటున్నప్పుడు
అందరి భావస్పందనమొకటే
త్రివర్ణపతాక నీడన నిలిచి
దీక్షాకంకణధారులమై
'జనగణమన' అని పాడేవేళల
జాతీయత మా అందరిదొకటే ॥సమైక్య॥

విశాల భారత విశిష్ట సంస్కృతి
భిన్నత్వంలో ఏకత్వం
సమత మమత శాంతి స్నేహం
సమైక్య భారతి సౌభాగ్యం
యుగాల నుండి జగాన వెలిగే
ఉజ్జ్వల సంస్కృతి మాది
తరాల తరబడి నాగరికతగల
తరగని చరిత్ర మాది ॥సమైక్య॥

- కావూరి పాపయ్యశాస్త్రి





SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి. అభినయం చేయండి.

ఆ) మీ పాఠశాలలో ఇలాగే జెండా వందనం చేస్తారా? అప్పుడు మీకేమనిపిస్తుంది.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) "సమైక్య భారతి" గేయం చదువండి. గేయంలోని గుణింతాక్షరాలకు '◯' చుట్టండి. వాటిని కింద గీతలలో రాయండి.

______________________________

______________________________

______________________________

______________________________

ఆ) గేయం ఆధారంగా సంబంధం ఉన్న పదాలు జత చేసి రాయండి.

| | | | |
|---|---|---|---|
| 1) | భిన్నత్వం | విశిష్ట సంస్కృతి | ఉదా : భిన్నత్వం ఏకత్వం |
| 2) | సమతమమత | ఏకత్వం | ______ |
| 3) | విశాల భారత | సౌభాగ్యం | ______ |
| 4) | సమైక్య భారతి | శాంతి స్నేహం | ______ |

ఇ) కింది పదాలను చదువండి. వాటిలోని గుణింతాక్షరాలను విడిగా పలుకండి. వాటికి '◯' గుణింతాల చార్టులో గుర్తించండి.

**ఆ - ా**

| | | | | |
|---|---|---|---|---|
| కావలి | తాత | యాది | లాభం | గాలి |
| దాత | రాయి | చాప | నాప | వాన |
| జామ | పాప | శాపం | టాటా | బావ |
| సాన | డాబా | మాట | క్షామం | హారం |

SCERT TELANGANA

**ఇ – ి**

| | | | |
|---|---|---|---|
| కిటికి | పిలక | గిలక | బిరబిర |
| చిలక | మిరప | తిలకం | వికారం |
| దినం | శిల | నిజం | సినిమా |

**ఈ – ీ**

| | | | |
|---|---|---|---|
| కీసర | నీరజ | గీత | పీపా |
| చీర | మీసం | జీతం | వీసం |
| తీరం | రీతి | దీపం | సీసా |

**ఉ – ు**

| | | | | |
|---|---|---|---|---|
| కుడుక | పులుపు | గునపం | బురద | పులుగు |
| బురద | చురక | మునగ | తులం | యుగం |
| దుకాణం | ఆరు | నునుపు | శునకం | ఆవు |

**ఊ – ూ**

| | | | |
|---|---|---|---|
| కూడిక | నూకలు | గూడు | పూట |
| చూపు | బూటకం | జూలు | మూలం |
| తూకం | మయూరం | దూలం | రూపం |

**ఎ – ె**

| | | | |
|---|---|---|---|
| కెరటం | తెలుపు | మెరుపు | గెల |
| నెల | వెల | చెరువు | పెసర |
| కందెన | బెరడు | మెడ | రెండవ |

**ఏ – ే**

| | | | |
|---|---|---|---|
| కేవలం | టేకు | నేరం | గేదె |
| దేగ | పేపరు | చేదు | తేనె |
| మేత | జేజేలు | దేవత | రేగుపండు |

SCERTTELANGANA

**ఐ - ై**

| | | | | |
|---|---|---|---|---|
| కైక | తైలం | రైతు | గైడు | దైవం |
| లైను | చైను | పైరు | వైరం | జైన |
| నైలునది | శైలజ | టైరు | మైనం | బైబిలు |

**ఒ - ొ**

| | | | | |
|---|---|---|---|---|
| కొదువ | పొలం | గొంగడి | మొసలి | చొరవ |
| రొద | తొనలు | శొంఠి | నొసలు | సొంతం |
| పొడవు | బొంగరం | రొంప | సొగసు | హొయలు |

**ఓ - ో**

| | | | | |
|---|---|---|---|---|
| కోమలి | తోలు | మోసం | గోస | దోస |
| యోధుడు | చోటు | నోరు | రోకలి | జోరు |
| పోక | లోపల | టోకు | బోను | సోదరి |

**ఔ - ౌ**

| | | | | |
|---|---|---|---|---|
| కౌలు | నౌకరు | గౌను | పౌడరు | చౌక |
| మౌనం | టౌను | రౌతు | తౌడు | దౌడు |

## ఈ) కింది పదాలలో సరైన పదాన్ని గుర్తించి రాయండి.

1) నిదానం నిదనం నిదానాం నిదాంనం ______________

2) తెలంగణ తెలంగణా తెలంగాణ తేలగాణ ______________

3) కొకిల కొకీల కోకీల కోకిల ______________

4) రయితు రైతు రైతూ రైంతు ______________

5) దేవలయం దెవాలయం దెవలయం దేవాలయం ______________

## ఉ) కింది వాక్యాలలోని పదాలు తారుమారు అయినవి వాటిని సరిచేసి వాక్యాలను రాయండి.

1) మీతో ఉంటాం కలిసి మేమూ

______________________________

2) అందంగా తామరపూవు ఎంతో ఉంది కదా!

______________________________

SCERT TELANGANA

3) కూరగాయల పెరిగాయి ధరలు

_______________________________________________

4) నీరు కుందేలు తాగింది కడుపునిండా

_______________________________________________

5) గురువు వందనాలు గారికి

_______________________________________________

## ఊ) కింద ఇచ్చిన కథను చదివి తప్పొప్పులను గుర్తించండి.

ఒక నది ఒడ్డున ఉన్న మర్రి చెట్టుపై ఒక పావురం నివసిస్తూంది. దానికి నదిలోని నీటి ప్రవాహంలో కొట్టుకుపోతున్న ఒక చీమ కనబడింది. ఆ చీమను ఎలాగయినా కాపాడాలని అనుకున్నది. పావురము వెంటనే ఒక మర్రి ఆకును త్రుంచి చీమకు దగ్గరగా నీళ్ళలో వేసింది. ఆ ఆకుపై చీమ ఎక్కి కూర్చుంది. తేలుతున్న ఆ ఆకు ఒడ్డుకు చేరడంతో చీమ భూమిపైకి వచ్చింది. పావురం చేసిన సహాయానికి ధన్యవాదాలను తెలియజేసింది చీమ. చీమ కొంత దూరం ప్రయాణంచేస్తూ విల్లమ్ములతో అటువైపు వస్తున్న ఒక వేటగాన్ని చూసింది. ఆ వేటగాడు పావురాన్ని చూసాడు. ఒక్క క్షణంలో వేటగాడు చెట్టు చాటుకు వెళ్ళి బాణం ఎక్కుపెట్టి పావురానికి గురిపెట్టాడు. ఇది గమనించిన చీమ పరుగుతో వేటగాడిని సమీపించి కుట్టింది. బాధతో వేటగాడు అరిచాడు. బాణం గురితప్పింది. పావురం ఎగిరిపోయింది. తాను ఎలా రక్షింపబడ్డానన్న సంగతి పావురానికి తెలియలేదు. కానీ చీమకు మాత్రం తాను పొందిన ఉపకారానికి ప్రత్యుపకారం చేసాననే సంతోషంతో ఉంది.

1) ఒక నది ఒడ్డున మర్రి చెట్టు ఉన్నది. (తప్పు / ఒప్పు)

2) చీమ ఎక్కి కూర్చున్న ఆకు ఒడ్డుకు చేరలేదు. (తప్పు / ఒప్పు)

3) పావురం చేసిన సహాయానికి చీమ ధన్యవాదాలు తెలిపింది. (తప్పు / ఒప్పు)

4) వేటగాడు చీమను చూసి బాణం ఎక్కుపెట్టినాడు. (తప్పు / ఒప్పు)

5) చీమ వేటగాడిని కుట్టి పావురాన్ని రక్షించింది. (తప్పు / ఒప్పు)

SCERT TELANGANA

## III సొంతంగా రాయడం

**అ) కింది పట్టికలోని అక్షరాలకు గుణింతాలను చేర్చి రాయండి.**

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | కా | కి | కీ | కు | కూ | కె | కే | కై | కొ | కో | కౌ | కం |
| గ | | | | | | | | | | | | |
| జ | | | | | | | | | | | | |
| న | | | | | | | | | | | | |
| మ | | | | | | | | | | | | |
| ర | | | | | | | | | | | | |
| వ | | | | | | | | | | | | |
| శ | | | | | | | | | | | | |

**ఆ) బొమ్మల ఆధారంగా కింది వాటిలో లోపించిన గుణింతాక్షరాన్ని రాయండి.**



___ మ లి



___ లు



___ కి ల



___ ను



___ వు రం



___ పం



___ తు



___ క



___ డి



___ లు

SCERT TELANGANA

## ఇ) కింది బొమ్మల ఎదురుగా వాటి పేర్లు రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 |  | | 6 |  | |
| 2 |  | | 7 |  | |
| 3 |  | | 8 |  | |
| 4 |  | | 9 |  | |
| 5 |  | | 10 |  | |

## ఈ) కింది వాక్యాలను చదువండి. బొమ్మలకు బదులు పేర్లు చేర్చి రాయండి.

ఉదా: గోడ మీద  ఉంది.

గోడ మీద మేక ఉంది.

1) తాతగారు  కూర తింటారు.

______________________________

2)  నీటిలో ఈదుతుంది.

______________________________

3)  ఇంటి మీద నుండి దూకింది.

______________________________

4)  లో చెబితే బాగా వినబడుతుంది.

______________________________

5) ఇది పాప గౌను .

______________________________

SCERT TELANGANA

**ఉ) కింది పదాలతో సొంత వాక్యాలను రాయండి.**

1) దేశం : ____________________

2) శాంతి : ____________________

3) నీడ : ____________________

4) పతాకం : ____________________

5) వెలుగు : ____________________

**ఊ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.**


1) భిన్నత్వంలో ఏకత్వం అంటే ఏమిటి?

2) సమైక్యత అంటే ఏమిటని మీరు తెలుసుకున్నారు?

3) మన సంస్కృతి గొప్పతనం ఏమిటి?

## IV సృజనాత్మకత

**అ) కింది చిత్రాన్ని చూడండి. ఈ చిత్రంలోని వాళ్ళు ఏం మాట్లాడుతున్నారో ఊహించి రాయండి.**




____________________

____________________

____________________

____________________

____________________

____________________

____________________

____________________

____________________

____________________

____________________

SCERT TELANGANA

## V పదజాలం

**అ) కింది పదాల వరుసలో వేరుగా ఉన్న దానిని గుర్తించండి.**

| | | | | |
|---|---|---|---|---|
| 1) | పూవు | ఆకాశం | కాయ | పండు |
| 2) | గుడి | కలం | కాగితం | పలక |
| 3) | ఉంగరం | హారం | పాప | గాజులు |
| 4) | మేక | ఆవు | బర్రె | చేప |
| 5) | సైకిలు | కుర్చీ | బస్సు | కారు |

**ఆ) కింది పదాలకు బహువచనాలు రాయండి.**

1) ఊరు : ____________ 6) బడి : ____________

2) కాలం : ____________ 7) దారి : ____________

3) ఇల్లు : ____________ 8) కొడవలి : ____________

4) పాము : ____________ 9) పులి : ____________

5) గది : ____________ 10) తోట : ____________

**ఇ) కింది వాక్యాలలో గీత గీసిన పదానికి అర్థం రాయండి.**

1) మిత్రమా! నీవు చేసిన ఉపకారం మరువను. (                    )

2) గురువులకు గౌరవం ఇవ్వడం మన బాధ్యత. (                    )


3) జంక్‌ఫుడ్ ఆరోగ్యానికి హానికరం. (                    )

4) ఎలుకల బెడద వలన రైతుకు చాలా నష్టం. (                    )

5) నిదానమే ప్రధానం అంటారు. (                    )

SCERT TELANGANA

ఈ) కింద ఇచ్చిన వృక్షంలోని కొమ్మలో గల పదాలకు సంబంధించిన పదాలను ఆకులలో రాయండి.




## VI భాషను గురించి తెలుసుకుందాం

అ) కింది వాక్యాలను చదువండి. వాటిలోని క్రియా పదాలను గుర్తించండి. గీత గీయండి.

1) నాయనమ్మ పూలు తెంపుతున్నది.

2) మానస కుంటుడు బిళ్ళ ఆడుతుంది.

3) మేక ఆకులు తిన్నది.

4) రాజు పొలంలో కలుపు తీస్తున్నాడు.

5) అక్క సినిమాకు వెళుతుంది.

## ఆ) కింది వాక్యాలలో ఉన్న క్రియాపదాన్ని రాయండి.

1) అమ్మ జడ వేస్తున్నది. ( )

2) సాహితి ఇంటి పనులు నేర్చుకున్నది. ( )

3) పవన్ మొక్కలు నాటడానికి గుంతలు తీస్తున్నాడు. ( )

4) రజిత బిందె నిండా నీళ్ళు తెస్తుంది. ( )

5) రవి చెట్టుకున్న పండును ఎగిరి అందుకున్నాడు. ( )

## VII ప్రాజెక్టుపని

**ఏదైనా ఒక దేశభక్తి గేయాన్ని సేకరించండి. రాయండి. అభినయంతో పాడి వినిపించండి.**

### నేనివి చేయగలనా?

1) గేయాన్ని రాగయుక్తంగా పాడగలను, అభినయం చేయగలను. ఔను / కాదు

2) గుణింతాక్షరాలను, పదాలను, వాక్యాలను చదువగలను. ఔను / కాదు

3) ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను రాయగలను. ఔను / కాదు

4) చిత్రం ఆధారంగా సంభాషణలు రాయగలను. ఔను / కాదు

5) బొమ్మలు చూసి పదాలు, వాక్యాలు రాయగలను. ఔను / కాదు

6) క్రియా పదాలను గుర్తించగలను. ఔను / కాదు

### మంచి మాట


పని చేయకుండా ఎవ్వరు ఫలితాన్ని పొందలేరు.

– భగవద్గీత

SCERT TELANGANA

# 3. రెక్కల ఏనుగు

**కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.**



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

* బొమ్మలో ఏం కనిపిస్తున్నది?
* ఏనుగును చీమ అట్లా లేపగలుగుతుందా?
* చీమ ఏనుగును ఎత్తినప్పుడు ఏనుగుకు ఎట్లా అనిపించి ఉంటుంది?
* చీమ ఏమనుకుంటున్నది?

SCERT TELANGANA

**విద్యార్థులకు సూచనలు**



- పాఠంలోని బొమ్మలు చూడండి. ఆ బొమ్మల గురించి మాట్లాడండి.
- మీ ఉపాధ్యాయిని కథను చెపుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడుగండి. లేదా 'పదాలు-అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2022-23



అనగా అనగా ఒక రాజు. ఆ రాజుకి ఒక పెద్ద తోట. ఆ తోటకు కాపలాదారుడు సూరయ్య. అతని భార్య నరసమ్మ. వారు తోటలోనే నివసించేవారు.


ఒక రోజు ఉదయం సూరయ్య తోటలో తిరుగుతున్నాడు. ఒక వైపున చెట్లను మేసి ఉండటం గమనించాడు. రాజుగారికి ఇది తెలిస్తే శిక్ష తప్పదేమోనని భయపడ్డాడు. తోటంతా తిరిగాడు. కంచె అంతా బాగానే ఉంది. మరి జంతువులు లోపలికెలావచ్చాయి? సూరయ్యకు అర్థం కాలేదు.

ఆ రోజు నుండి ప్రతి రాత్రి సూరయ్య మాటువేసి కాపలాకాశాడు. పున్నమిరాత్రి వచ్చింది. వెన్నెల పిండారబోసినట్లుంది. సూరయ్య జాగ్రత్తగా చూస్తున్నాడు. ఇంతలో ఒక అద్భుతం జరిగింది. ఆకాశం నుండి ఒక కాంతి నెమ్మదిగా తోటలోకి దిగింది. అది ఒక అందమైన రెక్కల ఏనుగు. మిలమిలా మెరుస్తున్నది. సూరయ్య ఆశ్చర్యానికి అంతులేదు.

ఆ ఏనుగు తోటంతా తిరిగింది. తనకు ఇష్టమైన ఆకులన్నీ మేసింది. సూరయ్య ఏనుగును నెమ్మదిగా వెంటాడాడు. ఉదయం కావస్తోంది. ఏనుగు ఒక్కసారిగా ఘీంకరించింది. పైకి ఎగిరింది. సూరయ్య గబుక్కున దాని తోకపట్టుకున్నాడు. ఆకాశంలో పయనించాడు. వింతలోకం చేరాడు. అక్కడ ఎటుచూసినా రత్నరాసులే! భవనాలన్నీ బంగారుమయం! జంతువులు ఆకాశంలో ఎగురుతున్నాయి! పక్షులు మాట్లాడుతున్నాయి! పాములు తోకలపై లేచి పడగలు విప్పి నాట్యం చేస్తున్నాయి! ఆహా! ఎన్ని వింతలు, ఎన్ని మాయలు! ఇక సూరయ్య కోరిందే తడవుగా అన్నీ ప్రత్యక్షమయ్యాయి. తనకు కావలసినవన్నీ మూట కట్టుకున్నాడు. మళ్ళీ పున్నమి రోజు వచ్చింది ఏనుగు తోక పట్టుకుని భూలోకం చేరాడు. తాను చూసిన ఈ వింతలన్నీ సూరయ్య ఊరంతా చెప్పాడు. వింత వస్తువులన్నీ చూపాడు. కొంతమంది ఇతని మాటలు నమ్మలేదు. వారందరినీ వింతలోకం తీసుకుపోతానన్నాడు. పున్నమి రోజు రాత్రి వారందరినీ తోటకు రమ్మన్నాడు.

SCERT TELANGANA

పున్నమి రోజు రానే వచ్చింది. అందరూ చూస్తుండగా రెక్కల ఏనుగు తోటలో దిగింది. తనకు కావలసిన మేత మేసింది. ఉదయం కాబోతుండగా ఘీంకరించి పైకి ఎగిరింది.




సూరయ్య దాని తోక పట్టుకున్నాడు. అతని కాలును నరసమ్మ, ఆమె కాలు మరొకరు, ఇలా అందరూ వేలాడుతూ ఆకాశంలో ప్రయాణించసాగారు.

చివరలో మల్లమ్మ వేలాడుతున్నది. ఆమెకు ఒక సందేహం వచ్చింది. ఓపిక పట్టలేక పోయింది. "వింతలోకంలో గుమ్మడికాయలు ఎంత పెద్దవిగా ఉంటాయి?" అని పై వారిని అడిగింది. వారు తమ పైవారిని అడిగారు. చివరికి ఆ ప్రశ్న సూరయ్యకు చేరింది. సూరయ్య ఉత్సాహాన్ని ఆపుకోలేకపోయాడు.

గుమ్మడి కాయలు ఇంత పెద్దగా ఉంటాయని చూపబోయి చేతులు చాచాడు. అంతే ... ______________________

______________________________________________

(ఏమి జరిగిఉంటుందో ఊహించి చెప్పండి.)

SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

ఆ) రెక్కల ఏనుగులాగా మీకే రెక్కలుంటే ఏం చేస్తారు?


## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం


అ) కింది బొమ్మలను చూడండి. పదాలను చదువండి. ఒత్తు అక్షరాన్ని గుర్తించండి. ఒత్తు గుర్తును గడిలో రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
|  | - నక్క | - క్క | - 'క' ఒత్తు | |
|  | - జట్కా | - ట్కా | - 'క' ఒత్తు | |
|  | - మొగ్గ | - గ్గ | - 'గ' ఒత్తు | |
|  | - దుర్గ | - ర్గ | - 'గ' ఒత్తు | |
|  | - నిచ్చెన | - చ్చె | - 'చ' ఒత్తు | |
|  | - కుర్చీ | - ర్చీ | - 'చ' ఒత్తు | |

SCERT TELANGANA


 - గజ్జెలు - జ్జె - 'జ' ఒత్తు

 - దర్జీ - ర్జీ - 'జ' ఒత్తు

 - పుట్ట - ట్ట - 'ట' ఒత్తు

 - డాక్టరు - క్ట - 'ట' ఒత్తు

 - లడ్డు - డ్డు - 'డ' ఒత్తు

 - కార్డు - ర్డు - 'డ' ఒత్తు

 - నత్త - త్త - 'త' ఒత్తు

 - పుస్తకం - స్త - 'త' ఒత్తు

 - ఎద్దు - ద్దు - 'ద' ఒత్తు

 - గార్దభం - ర్ద - 'ద' ఒత్తు

SCERTTELANGANA


- దున్నపోతు - న్న - 'న' ఒత్తు



- రాట్నం - ట్న - 'న' ఒత్తు



- చెప్పులు - ప్ప - 'ప' ఒత్తు


- దర్పణం - ర్ప - 'ప' ఒత్తు



- సబ్బు - బ్బ - 'బ' ఒత్తు


- బల్బు - ల్బ - 'బ' ఒత్తు


- నిమ్మకాయ - మ్మ - 'మ' ఒత్తు


- చార్మినారు - ర్మి - 'మ' ఒత్తు


- రొయ్య - య్య - 'య' ఒత్తు


- ముత్యం - త్య - 'య' ఒత్తు

SCERTTELANGANA

 - గుర్రం - ర్ర - 'ర' ఒత్తు

 - చక్రం - క్ర - 'ర' ఒత్తు

 - పిల్లి - ల్లి - 'ల' ఒత్తు

 - ఇడ్లీలు - డ్లీ - 'ల' ఒత్తు

 - దువ్వెన - వ్వె - 'వ' ఒత్తు

 - స్వాగతం - స్వా - 'వ' ఒత్తు

 - ధనుస్సు - స్సు - 'స' ఒత్తు

 - మిక్సీ - క్సీ - 'స' ఒత్తు

 - పెళ్ళి - ళ్ళి - 'ళ' ఒత్తు

SCERT TELANGANA

**ఆ) కింది ద్విత్వాక్షర పదాలను చదువండి. వాటిలో ద్విత్వాక్షరానికి ‘ ○ ’ చుట్టండి.**

| | | | |
|---|---|---|---|
| చక్కెర | అమ్మ | కొత్త | బల్లి |
| అన్నం | కొయ్య | తొర్రి | ముద్దబంతి |
| గువ్వ | సజ్జలు | బొగ్గు | పచ్చడి |
| చెట్టు | లడ్డు | పప్పు | కొబ్బరి |

**ఇ) కింది సంయుక్తాక్షర పదాలను చదువండి. సంయుక్తాక్షరానికి ‘ ○ ’ చుట్టండి.**

| | | | |
|---|---|---|---|
| ఎడ్లబండి | సర్కసు | ధర్మం | పార్వతి |
| సభ్యులు | మార్పు | ఉత్సాహం | ప్రకృతి |
| పట్నం | హర్షం | రత్నం | చర్చ |
| దర్జీ | వర్గం | నష్టం | మర్యాద |

**ఈ) కింది వాక్యాలలోని కొన్ని అక్షరాలకు ఒత్తులు లేవు. సరైన ఒత్తులు చేర్చి రాయండి.**

1) రామ చిలుకకు ఎరని ముకు ఉంటుంది.

2) పెద్దలతో మరాదగా మాట్లాడాలి.

3) సైకిలుకు రెండు చకాలు ఉంటాయి.

4) మనదేశ రాజధాని ఢిలి.

5) కథల పుసకాలు నాకు చాలా ఇషం.

**ఉ) కింది పేరాను చదివి ఖాళీలను పూరించండి.**

**( చెట్టు, దర్వాజ, పచ్చడి, పండ్లు, రసం, పుల్లని )**

మామిడి ______________ వల్ల అనేక లాభాలున్నాయి. దాని ఆకులు ______________ కు తోరణం కడతారు. ______________ కాయలతో ______________ పెడుతారు. మామిడి ______________ అందరికీ ఇష్టం. ఆ పండ్లతో ______________ చేస్తారు.


SCERT TELANGANA

ఊ) కింది వాక్యాలు చదువండి. ఔను / కాదు గుర్తించండి.

1. నాకు మా అమ్మ అంటే చాలా ఇష్టం. ఔను / కాదు
2. నా పనులన్నీ మా అమ్మనే చేస్తుంది. ఔను / కాదు
3. నేను అమ్మ మాట వింటాను. ఔను / కాదు
4. నేను మా అమ్మ మాటకు ఎప్పుడూ ఎదురు చెప్పను. ఔను / కాదు
5. నాకు మా అమ్మ మీద అప్పుడప్పుడు కోపం వస్తుంది. ఔను / కాదు
6. మా అమ్మ అన్నం కలిపి పెడితే ఇష్టంగా తింటాను. ఔను / కాదు
7. మా అమ్మ ఇంట్లో లేకపోతే నాకు ఏడుపొస్తుంది. ఔను / కాదు
8. మా అమ్మను చూడకుండ నేను ఉండలేను. ఔను / కాదు
9. మా అమ్మ నాతో ఆడుకుంటుంది. ఔను / కాదు
10. మా అమ్మ ఎప్పుడూ నాతోనే ఉండాలనుకుంటాను. ఔను / కాదు

## III సొంతంగా రాయడం

అ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు రాయండి.


________


________


________


________



________


________


________


________


SCERT TELANGANA





9











ఆ) మీకు ఇష్టమైన ఆహారపదార్థాల పేర్లను రాయండి.

ఇ) మీ ఇంట్లోని వారి పేర్లు, మిత్రులు, బంధువుల పేర్లను కింది పట్టికలో రాయండి.


| ఇంట్లోని వారి పేర్లు | బంధువుల పేర్లు | మిత్రుల పేర్లు |
|---|---|---|
| | | |

SCERT TELANGANA


ఈ) కింది బొమ్మలకు పేర్లను రాయండి. ఆ పదంతో ఒక సొంతవాక్యం రాయండి.

1)  ______________________________

2)  ______________________________

3)  ______________________________

4)  ______________________________

5)  ______________________________

6)  ______________________________

SCERT TELANGANA

ఉ) కింద ఇచ్చిన రెండు పదాలను ఉపయోగించి వాక్యాలను రాయండి.

| | | |
|---|---|---|
| బస్తా – బియ్యం | కత్తెర – బట్టలు | ఇల్లు – సున్నం |
| చెట్లు – పండ్లు | ఆలుగడ్డ – చుట్టాలు | పెద్దలు – నమస్కారం |

ఊ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1) సూరయ్య చూసిన వింతలోకం ఎలా ఉంది?

2) మల్లమ్మకు వచ్చిన సందేహం ఏమిటి? చివరికి ఏం జరిగి ఉంటుంది?

## IV సృజనాత్మకత

అ) కింది చిత్రం ఆధారంగా కథను రాయండి.



______________________________________________


______________________________________________

______________________________________________

______________________________________________

## V పదజాలం

అ) తోటకు సంబంధించిన పదాలు రాయండి.




SCERT TELANGANA

**ఆ)** **ఈ పాఠంలో 'మిలమిల మెరవడం' అనే పదం ఉన్నది కదా! 'మిలమిల' ఇలాంటి పదాలు మరికొన్ని రాయండి.**

ఉదా: తళతళ ______ ______ ______

**ఇ)** **కింది పదాల వరుసలో ఒక పదం వేరుగా ఉన్నది. దానిని గుర్తించండి.**

| | | | | |
|---|---|---|---|---|
| 1) | చిక్కుడుకాయ | గుమ్మడికాయ | తలకాయ | బీరకాయ |
| 2) | ఏనుగు | గుర్రం | గాడిద | చిలుక |
| 3) | ఆకాశం | మొసలి | చుక్కలు | చంద్రుడు |
| 4) | నలుపు | తెలుపు | ఎరుపు | గెలుపు |

## VI భాషను గురించి తెలుసుకుందాం

**అ)** **కింది పదాలను చదువండి. ద్విత్వాక్షరాలు, సంయుక్తాక్షర పదాలను పట్టికలో రాయండి.**

1. శుభ్రం  2. త్యాగం  3. నిద్ర  4. చుట్టం

5. శాశ్వతం  6. వెన్న  7. బిడ్డ  8. బుద్ధి

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు |
|---|---|
| | |

**ఆ)** **కింది వాక్యాలను చదువండి. విశేషణ పదాలను గుర్తించి రాయండి.**

1) ఎర్ర మందారాల దండ తెచ్చారు. ______

2) జింక వేగంగా పరుగెత్తుతుంది. ______

3) చింతకాయలు పుల్లగా ఉంటాయి. ______

4) మా బడిలో విశాలమైన ఆటస్థలం ఉన్నది. ______

**ఇ)** **కింది వాక్యాలకు ఇచ్చిన ( ) లో ఇచ్చిన విశేషణ పదాలను చేర్చి మరలా రాయండి.**

**( ఘనంగా, పెద్ద, చాలా, తియ్యని, మంచి )**

1) పొట్లకాయ పొడవుగా ఉన్నది.

______



SCERT TELANGANA

2) అక్క పెళ్ళి చేశారు.

---

3) అమ్మ లడ్డూలు చేసింది.

---

4) మా ఊరిలో చెరువు ఉన్నది.

---

5) రాజు పాట పాడాడు.

---

## VII ప్రాజెక్టుపని

**ఏదైనా వింత కథను సేకరించండి. దానిని తరగతిలో చదివి వినిపించండి.**

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | రెక్కల ఏనుగు కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | ద్విత్వ, సంయుక్తాక్షర పదాలను చదువగలను, రాయగలను. | ఔను / కాదు |
| 3) | ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను రాయగలను. | ఔను / కాదు |
| 4) | చిత్రం ఆధారంగా కథను రాయగలను. | ఔను / కాదు |
| 5) | సూచనల ప్రకారం పదాలను రాయగలను. | ఔను / కాదు |
| 6) | విశేషణ పదాలను గుర్తించగలను. విశేషణాలతో వాక్యాలను రాయగలను. | ఔను / కాదు |

**మంచి మాట**


అపారమైన విశ్వాసం, అనంతమైన శక్తి ఇవే
విజయ సాధనకు మార్గాలు.

– స్వామి వివేకానంద

SCERT TELANGANA

# 4. పరిశుభ్రత

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

* పై రెండు బొమ్మలలో మీరు గమనించిన తేడా ఏమిటో చెప్పండి.
* మన పరిసరాలను ఏ విధంగా ఉంచుకోవాలి? ఎందుకు?
* మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే మనం చేయవలసిన పనులు ఏవి? చేయకూడని పనులు ఏవి?



**విద్యార్థులకు సూచనలు**

- మీ ఉపాధ్యాయిని పాఠం చెప్పేటప్పుడు జాగ్రత్తగా వినండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడుగండి. లేదా 'పదాలు-అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA

బడిలో స్వల్ప విరామం అయినాక పిల్లలందరూ తరగతి గదులలోకి వచ్చారు. 5వ తరగతిలోకి గిరిజ టీచరు వచ్చింది. పిల్లలు మాట్లాడుతుండటం గమనించింది టీచరు.

**టీచర్** : ఏమిటి రాజేశ్? ఏమిటి విషయం?

**రాజేశ్** : ఏం లేదు టీచర్. బడి బయట రచ్చబండ దగ్గర షామియానా, స్టేజి వేసి ఏదో కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు కదా! ఏమిటి? అని రమేశ్ అడుగుతున్నాడు.


**టీచర్** : మరి ఏం చెప్పావు?

**రాజేశ్** : అది "నిర్మల్ గ్రామ పురస్కార్ అవార్డు వేడుక" అని బోర్డు మీద రాసి ఉండటం చూసాను టీచర్. అదే చెప్తున్నా.

**టీచర్** : "నిర్మల్ గ్రామ పురస్కార్" అంటే ఏమిటో తెలుసా మీకు?

**రమేశ్** : తెలియదు టీచర్. మీరు చెప్పండి.

SCERT TELANGANA



**టీచర్** : "నిర్మల్ గ్రామ పురస్కార్" అనేది భారత ప్రభుత్వం రూపొందించిన ఒక పథకానికి సంబంధించిన అవార్డు. "నిర్మల్ భారత్ అభియాన్" సంస్థ ద్వారా ఈ అవార్డును అందిస్తారు.

**రాజేశ్** : ఈ అవార్డును ఎందుకు ఇస్తారు టీచర్?

**టీచర్** : భారత దేశంలోని గ్రామాలన్నీ స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది.

**రాజేశ్** : అంటే ఆ గ్రామాలు ఎలా ఉండాలి టీచర్?

**టీచర్** : సాధారణంగా ప్రజలు అనారోగ్యం పాలుకావడానికి మూలకారణం కాలుష్యం. ఇది పరిసరాల కాలుష్యం, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం... ఇలా రకరకాలు. ఏ గ్రామాలైతే ఇటువంటి కాలుష్యాలేవీ లేకుండా, స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టి గ్రామ పరిసరాలను నిర్మలంగా ఉంచుతాయో... అటువంటి గ్రామాలు అన్నమాట.

**రమేశ్** : స్వచ్ఛతా కార్యక్రమాలు అంటే ఏమేం చేస్తారు? టీచర్!

**టీచర్** : స్వచ్ఛతా కార్యక్రమాలంటే గ్రామంలోని పరిసరాలన్నీ శుభ్రంగా ఉండేలా చూడాలి. పారిశుధ్య కార్మికులను నియమించి తడిచెత్త, పొడిచెత్త వేరు వేరుగా సేకరించాలి. ఈ వ్యర్థాల నుండి ఉపయోగకరమైన ఇంధనాలు తయారుచేయాలి. మురికి నీరు నిలవ ఉండకుండా చూడాలి. క్రిమిసంహారక మందులు కొట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి. తరచుగా దోమల మందు పిచికారి చేసి ప్రజలు అనారోగ్యంపాలు కాకుండా చూడాలి. ప్రమాదకరమైన రసాయనాలు, విషవాయువులు విడుదల చేసే కర్మాగారాలను జనావాసాలకు దూరంగా నిర్మించాలి. గ్రామ ప్రజలందరికి రక్షిత మంచినీరు అందజేయాలి. ఏ గ్రామంలో అయితే ఈ కార్యక్రమాలన్నీ చేపట్టి గ్రామంలో సంపూర్ణ పరిశుభ్రత సాధించారని ధృవీకరించబడుతుందో ఆ గ్రామాన్ని అవార్డుకు ఎంపిక చేస్తారు.

**రమేశ్** : అయితే మన గ్రామంలో ఇటువంటి పనులన్నీ చేయడంవల్ల మన గ్రామానికి "నిర్మల్ గ్రామ పురస్కార్" అవార్డు వచ్చింది కదా! టీచర్!

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2022-23

టీచర్ : అవును! మన గ్రామ సర్పంచ్ గారు మన గ్రామాన్ని స్వచ్ఛమైన గ్రామంగా తీర్చిదిద్దారు. గ్రామ ప్రజల ఆరోగ్యానికి ఏ హానీ రాకుండా చాలా చర్యలు తీసుకొన్నారు. అందుకే మన గ్రామానికి అవార్డు వచ్చింది.

రాజేశ్ : అవార్డు అంటే ఏమి ఇస్తారు టీచర్?

టీచర్ : "నిర్మల్ గ్రామ పురస్కార్" అవార్డుగా, గ్రామ జనాభా ఆధారంగా రూ.5000/- నుండి రూ.5,00,000/- వరకు నగదు బహుమానం, ధృవపత్రం, జ్ఞాపికను అందజేస్తారు. ఈ నగదును గ్రామ అభివృద్ధి పనులకు ఉపయోగించాలి. వీటిని రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో అందజేస్తారు. 2019 సంవత్సరంలో పెద్దపల్లి జిల్లాను దేశంలోని అత్యుత్తమ జిల్లాగా గుర్తించి అవార్డును అందజేశారు.

రమేశ్ : అవునా! మరి దీనిని ఎవరికి ఇచ్చారు?

టీచర్ : పెద్దపల్లి జిల్లా పక్షాన జిల్లా కలెక్టర్ గారు ఢిల్లీకి వెళ్ళి అవార్డును అందుకొన్నారు. దేశంలోని 690 జిల్లాల్లో ఉత్తమ జిల్లాగా ఎంపిక కావడం మన రాష్ట్రానికి గర్వకారణం కదా!

పిల్లలు : అవును టీచర్!

టీచర్ : అంతేకాదు, మనం మన ఇల్లు, తరగతి గది, బడితోపాటు మన పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. దీనివల్ల మనం అనారోగ్యం బారిన పడకుండా ఉంటాం.

రాజేశ్ : అవును టీచర్! మన గ్రామంలో ఒక్కరికి కూడా కరోనా సోకలేదు.

టీచర్ : అవును! సర్పంచ్ గారు చేపట్టిన పనులకు గ్రామ ప్రజలంతా సహకరించారు. అందుకే మన గ్రామం అవార్డు గెలుచుకొంది. మీరు కూడా ఈ కార్యక్రమాలన్ని సజావుగా కొనసాగేటట్లు చూడాలి. అన్ని గ్రామాలూ ఇలా సంపూర్ణ పరిశుభ్రత సాధిస్తే భారతదేశం మొత్తం సురక్షితంగా, సుభిక్షంగా, సుసంపన్నంగా... వెలుగొందుతుంది.

పిల్లలందరూ : జై భారత్... జై జై భారత్.

SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

**అ) మీ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ఏమేం చేస్తారో చెప్పండి.**

**ఆ) మనం రోగాల బారిన పడకుండా ఉండాలంటే వ్యక్తిగతంగా పాటించవలసిన మంచి అలవాట్లు ఏమిటో చెప్పండి.**

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది పేరా చదువండి. ఖాళీలలో ఉండవలసిన పదాన్ని ఊహించి రాయండి.**

ప్లాస్టిక్ ఎక్కువగా ________ వల్ల మన పరిసరాలు కాలుష్యం అవుతాయి. ప్లాస్టిక్ ________ పారేస్తే అది మట్టిలో కలిసిపోదు. ఏళ్ళ తరబడి అట్లానే ఉండి మట్టి అంతా ________ మయం అవుతుంది. ప్లాస్టిక్ సంచుల స్థానంలో కాగితపు సంచులు లేదా గుడ్డ సంచులు ________ మంచిది. కానీ మనం ప్లాస్టిక్ ________ మానేసి కాగితాన్నే ________ మొదలుపెడితే ఎంత కాగితమైనా సరిపోదు. అందుకు ఎన్నో చెట్లను నరికివేయాల్సి వస్తుంది. కాని కాగితాన్ని పద్ధతిగా, పొదుపుగా ________ ఎక్కువ చెట్లను నరకాల్సిన పని ఉండదు. అంతేకాక ________ ఒక్కరూ తమ తమ పుట్టిన రోజునాడు మూడు లేక నాలుగు ________ నాటితే చెట్లకు కొదవే ఉండదు కదా!

**ఆ) కింది పేరాను చదువండి. పట్టికను పూరించండి.**

స్వచ్ఛ సర్వేక్షణ్ అనేది పరిశుభ్రత కోసం భారత ప్రభుత్వం చేపట్టిన ఒక ర్యాంకింగ్ వ్యవస్థ. ఇందులో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో పరిశుభ్రత స్థాయిలను అంచనావేస్తారు. స్వచ్ఛత మిషన్ కార్యక్రమాలను అమలుచేయడంలో (వారు) చేపట్టిన వినూత్న పద్ధతులు పరిగణనలోకి తీసుకుంటారు. వీటి ఆధారంగా ప్రాంతాల వారీగా ర్యాంకులు ఇస్తారు. ఇవి జాతీయ స్థాయలో మరియు రాష్ట్ర స్థాయిలో ఉంటాయి.

2018 సంవత్సరంలో మన తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా "స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్" కింద దక్షిణ భారతదేశంలో మొదటి స్థానంలో, జాతీయ స్థాయిలో మూడవ స్థానంలో నిలిచి అవార్డును పొందింది. కేంద్ర మంత్రి ఉమాభారతి గారి చేతుల మీదుగా జిల్లా కలెక్టరు శ్రీదేవసేన

SCERT TELANGANA

గారు అవార్డును అందుకున్నారు. 2019లో "స్వచ్ఛ సుందర్ శౌచాలయ" కింద జాతీయ స్థాయి అవార్డును కూడా గజేంద్ర సింగ్ షెకావత్ గారి ద్వారా కూడా అందుకున్నారు. 2019లో కూడా "స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్" కింద జాతీయ స్థాయిలో ఉత్తమ జిల్లాగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడి గారి చేతుల మీదుగా కూడా అవార్డును అందుకుంది. 2020 సం॥లో కూడా జాతీయ స్థాయిలో "స్వచ్ఛ దర్పణ్" ఉత్తమ జిల్లాగా ఎంపికైనందున మరల అవార్డును కేంద్ర మంత్రి అమీర్‌ఖాన్ చేతుల మీదుగా అందుకున్నారు. దీనితోపాటు 2020లో "స్వచ్ఛ సుందర్ శౌచాలయ్" అవార్డును ప్రపంచ శౌచాలయ దినోత్సవం అయిన నవంబరు 19వ తేదీన అందుకున్నారు.

**పెద్దపల్లి జిల్లా అందుకున్న అవార్డుల వివరాలు :**

| క్ర.సం. | అవార్డు పేరు | అందుకున్న సం॥ | అందజేసిన వారు |
|---|---|---|---|
| | | | |

## III సొంతంగా రాయడం

అ) అనారోగ్యాలకు కారణం కాలుష్యం కదా! ఎటువంటి కాలుష్యాలవల్ల అనారోగ్యం కలుగుతుందో రాయండి.

ఆ) స్వచ్ఛతా కార్యక్రమాలంటే ఏమిటో రాయండి.

ఇ) మీ బడిని "స్వచ్ఛ పాఠశాల"గా ఉంచడానికి మీరు ఏమేం పనులు చేస్తారు?

## IV సృజనాత్మకత


అ) మీ పాఠశాల "స్వచ్ఛ పాఠశాల" కావాలంటే, బడిలో పిల్లలు చేయవలసిన పనులు, చేయకూడని పనులను తెలిపేలా ఒక పోస్టరును తయారుచేయండి, దానిని ప్రదర్శించండి.

SCERT TELANGANA

## V పదజాలం

**అ) మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ఉపయోగించే వస్తువులు, పదార్థాలు రాయండి.**

ఉదా:




**ఆ) కింది పదాల చివరి అక్షరంతో మొదలయ్యే పదాలను రాయండి.**

ఉదా: కరోనా – నాలుగు – గునపం – పండుగ – గడప

1) పథకం, __________, __________, __________

2) పరిశుభ్రత, __________, __________, __________

3) సాధన, __________, __________, __________

4) గ్రామం, __________, __________, __________

5) గిరిజ, __________, __________, __________

**ఇ) కింది పదాలను చదవండి. సరైన ప్రాసపదాన్ని ఖాళీలో రాయండి.**

**( మొక్క, నక్క, రెక్క, ముక్క, తొక్క, చుక్క, చెక్క )**

ఉదా : గులాబి మొక్క

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) | అరటి | __________ | 4) | గంధపు | __________ |
| 2) | పక్షి | __________ | 5) | చక్కని | __________ |
| 3) | కొబ్బరి | __________ | 6) | టక్కరి | __________ |

SCERT TELANGANA

## VI భాషను గురించి తెలుసుకుందాం

### అ) కింది వాక్యాలను చదువండి.

మా ఊరు వెంకటాపురం.

నేను 5వ తరగతి చదువుతున్నాను.

పై వాక్యాల చివర చుక్క ( . ) ఉన్నది. ఇలాంటి చుక్కను విరమణ / విశ్రమణ బిందువు అంటారు. దీనినే ఆంగ్లంలో **"ఫుల్ స్టాప్"** అంటారు.

### ఆ) కింది వాక్యాన్ని చదువండి. పేర్ల మధ్య ఉన్న గుర్తును పరిశీలించండి.

పూజిత, వాణి, రమేశ్ పరుగు పందెంలో పోటీ చేశారు.

పై వాక్యంలో పేర్ల మధ్య ( , ) గుర్తు ఉన్నది. వాక్యంలో స్వల్పంగా విరామం ఇచ్చే చోట ( , ) ను ఉంచుతాం. దీనిని 'కామా' అని అంటారు.

### ఇ) కింది వాక్యాలలో ( . , ) లను సరియైన చోట ఉంచి రాయండి.

1) తోటలో మల్లెలు మందారాలు గులాబీ మొక్కలతో పాటు తులసి దవనం మొక్కలు కూడా ఉన్నాయి

2) ఆకాశంలో సూర్యుడు చంద్రుడు నక్షత్రాలు మేఘాలు ఉంటాయి

3) పాయసం చేయడానికి పాలు చక్కెర జీడిపలుకులు యాలకుల పొడి సేమియా నెయ్యి కావాలి

4) సంచిలో పుస్తకాలు పెన్నులు రేగిపండ్లు చాకెట్లు ఉన్నాయి

5) నాన్న సంతకు వెళ్ళాడు సంత నుండి వంకాయలు బెండకాయలు టమాటాలు పూలు కొబ్బరికాయ అరటిపండ్లు తెచ్చారు.

SCERT TELANGANA

## VII ప్రాజెక్టుపని

**నిర్మల్ గ్రామీణ్ పురస్కార్‌లు 2018 సం॥ నుండి 2021 సం॥ వరకు ఏయే జిల్లాలకు వచ్చాయో తెలుసుకొని పట్టికలో రాసి ప్రదర్శించండి.**

| సంవత్సరం | పురస్కార్ పొందిన జిల్లా / గ్రామం | రాష్ట్రం పేరు |
|---|---|---|
| 2018 | | |
| 2019 | | |
| 2020 | | |
| 2021 | | |

### నేనివి చేయగలనా?

1) రోగాల బారిన పడకుండా ఉంచే మంచి అలవాట్ల గురించి చెప్పగలను. ఔను / కాదు

2) పేరా చదివి ఖాళీలు మరియు పట్టిక పూరించగలను. ఔను / కాదు

3) స్వచ్ఛతా కార్యక్రమాల గురించి రాయగలను. ఔను / కాదు

4) బడిని స్వచ్ఛ పాఠశాలగా చేయడానికి చేయవలసిన, చేయకూడని పనులు తెలిపే పోస్టరు తయారుచేయగలను. ఔను / కాదు

5) పరిశుభ్రతకు చెందిన పదాలను, అంత్యాక్షరి పదాలను, ప్రాస పదాలను రాయగలను. ఔను / కాదు

6) వాక్యాంత బిందువు, స్వల్ప విరామ బిందువు ఉపయోగించగలను. ఔను / కాదు

### మంచి మాట


పరిశుభ్రత అభివృద్ధికి సంకేతం.

అన్ని వ్యాధులను దూరం చేయడానికి పరిశుభ్రత ఒక్కటే మార్గం.

SCERT TELANGANA

# 5. నిర్మల్ బొమ్మలు

**కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.**



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

* పై చిత్రంలో ఏమేం కనిపిస్తున్నవి?
* ఇలాంటి బొమ్మల కొలువు మీరెప్పుడైనా చూశారా? దాని గురించి చెప్పండి.
* ఇలాంటి బొమ్మలను వేటితో చేస్తారు? ఎలా చేస్తారు?

SCERT TELANGANA



**విద్యార్థులకు సూచనలు**

☞ మీ ఉపాధ్యాయిని పాఠం చెప్పేటప్పుడు జాగ్రత్తగా వినండి.

☞ పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.


☞ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడుగండి. లేదా 'పదాలు-అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

పిల్లలూ! బాగున్నారా! అందరూ చాలా ఉత్సాహంగా, హుషారుగా కనపడుతున్నారు. మమ్మల్ని చూస్తూ చాలా ఆనందపడుతున్నట్లు ఉన్నారు. మాతో ఆడుకోవాలని ఉబలాట పడుతున్నారా? మాలో మీకు ఒక ప్రత్యేకత కనబడుతున్నది కదా! ఇంతకూ మేమెవరో తెలుసా?.

పిల్లలూ! మేము కొయ్యతో తయారైన బొమ్మలం. తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ జిల్లాలో మమ్మల్ని తయారుచేస్తారు. అందుకని మమ్మల్ని నిర్మల్ కొయ్య బొమ్మలు అని పిలుస్తారు.

మాకు 400 సం॥ల చరిత్ర ఉంది. నిర్మల్ సంస్థానాన్ని పాలించిన నిమ్మనాయుడు దేశం నలుమూలల నుంచి కళాకారులను రప్పించి చేతికళలను / హస్తకళలను అభివృద్ధి పరిచాడు. దీనితో 17వ శతాబ్దంలో నిర్మల్ పట్టణంలో నిర్మల్ కొయ్య బొమ్మల పరిశ్రమ ప్రారంభమైనది. 1955 సం॥లో నిర్మల్ కొయ్యబొమ్మల సహకార సంస్థను ఏర్పరచారు.





SCERT TELANGANA

ఇక్కడి కళాకారుల చేతులలో ఏం మహత్యం ఉందో గాని మమ్ములను జీవం ఉట్టిపడేలా తయారుచేస్తారు. అడవులలో దొరికే పొనికి కర్రను ఉపయోగిస్తారు. ముందుగా కొయ్యను చిన్న చిన్న ఆకారాలుగా చెక్కుతారు. తరువాత చింతగింజల పిండితో తయారుచేసిన జిగురుతో వాటిని అతికిస్తారు. దాంతో అందమైన ఆకారం తయారౌతుంది. దానిని ఎండలో ఆరబెడతారు. తరువాత అడవులలో దొరికే ఆకు పసర్లతో తయారుచేసిన సహజ రంగులను మాకు అద్ది మమ్మల్ని ఆకర్షణీయంగా తయారుచేస్తారు. అలా చేసిన వాటిలో పండ్లు, కూరగాయలు, లవంగాలు, యాలకులు, అగ్గిపెట్టె, తమలపాకులు మొదలైనవి చూస్తే చాలా సహజంగా ఉంటాయి. ముట్టుకొని చూసేదాకా మేం బొమ్మలం అని మీకు తెలియదు. అంత సహజంగా ఉంటాయి.

ఈ కళాకారులు మమ్మల్ని తయారుచేయడంతోపాటు వర్ణచిత్రాలు కూడా గీస్తారు. పిల్లలూ! మేం ఎంతో అందంగా, అద్భుతంగా, సహజత్వం ఉట్టిపడేలా ఉంటాం. కురుక్షేత్ర యుద్ధంలో శ్రీకృష్ణుడు అర్జునుడికి చేసిన గీతోపదేశం చిత్రం, మునికోపంవల్ల శిలారూపం దాల్చిన గంధర్వకన్య చిత్రం, ప్రకృతి చిత్రాలు, దేవతల చిత్రాలు మొదలగునవి మాలో బాగా ప్రసిద్ధిగాంచినవి.

మా గురించి తెలుసుకొంటుంటే మమ్మల్ని చూడాలనిపిస్తుంది కదా పిల్లలూ! మమ్మల్ని మీ ఇంటికి తీసుకువచ్చి మీ ఇంటిని అందంగా అలంకరించుకోవాలని అనిపిస్తుందా? మేము మన రాష్ట్రంలోని నగరాలలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన హస్తకళా వస్తువుల విక్రయకేంద్రాలైన గోల్కొండ ఎంపోరియంలలో మేము కొలువుదీరి ఉంటాం. అక్కడ మమ్మల్ని మీరు కొనుక్కొని మీ ఇళ్ళకు తీసుకొని వెళ్ళవచ్చు.

దేశంలోకెల్లా అందమైన బొమ్మలం మేమే అని మన రాష్ట్రపతి మాకు అవార్డును కూడా ఇచ్చారు. మాకు మన దేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా కూడా ఆదరణ ఉన్నది. అమెరికా, రష్యా, మలేషియా, స్విట్జర్లాండ్, సింగపూర్, దుబాయ్ మొదలైన దేశాలలో కూడా మాకు మంచి గిరాకీ ఉంది.

మా గురించి ఎన్నో విషయాలు తెలుసుకొన్నారు కదా! మరి... మమ్మల్ని చూడడానికి మా గురించి మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి నిర్మల్ పట్టణాన్ని తప్పకుండా సందర్శిస్తారు కదా! అక్కడ కలుద్దాం!



SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) మీకు ఏ బొమ్మలంటే ఇష్టమో చెప్పండి. ఎందుకు ఇష్టమో చెప్పండి.

ఆ) మీరు బొమ్మలతో ఏం చేస్తారు?

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) కింది వాక్యాలను చదువండి. వాటిని వరుసక్రమంలో రాయండి.

1) అందమైన రూపాలను ఎండలో ఆరబెడతారు.

2) జీవం ఉట్టిపడే కొయ్యబొమ్మలు తయారౌతాయి.

3) అడవులలో దొరికే పొనికి కర్రను ఉపయోగిస్తారు.

4) ఆకు పసర్లతో తయారుచేసిన రంగులు అద్దుతారు.

5) చింత గింజల పిండి జిగురుతో అతికిస్తారు.

6) ముందుగా కొయ్యను చిన్న చిన్న ఆకారాలుగా చెక్కుతారు.

1. ____________________

2. ____________________

3. ____________________

4. ____________________

5. ____________________

6. ____________________

ఆ) కింది పేరాను చదువండి. పేరా కింద తప్పుగా ఇచ్చిన వాక్యాలను పేరా ఆధారంగా సరిచేసి రాయండి.

పిల్లలూ! బాగున్నారా! నేనెవరో గుర్తుపట్టండి చూద్దాం! "ఆకాశంలో ఎగురుతాను కాని పక్షిని కాను. తోక ఉంటది కాని జంతువును కాను. రెక్కలు లేవు గాని పైకి ఎగురగలను."

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2022-23

శభాష్ పిల్లలూ! భలే గుర్తుపట్టారు. ఔను! నేను పతంగిని. మీకందరికీ నాతో ఆడుకోవడం ఇష్టం కదా! నాకు సంక్రాంతి పండుగ అంటే చాలా ఇష్టం. ఎందుకంటే భోగి పండుగ రోజున మీరు నన్ను రకరకాల ఆకారాలతో అందంగా అలంకరించి పోటీపడి ఎగరేస్తారు. కాలం మారినాకొద్ది మాలో కూడా ఎన్నో మార్పులు వచ్చాయి. మాలో కొందరికి తోకలు లేవు. కొందరికి పెద్ద పెద్ద తోకలు. కొందరికి పెద్ద పెద్ద కళ్ళు. కొందరివి వింత వింత ఆకారాలు. అయినా అందరం ఆకాశంలో ఆనందంగా ఎగురుతుంటాం. మేము ఎంత పైకి ఎగిరినా దారం అనే మా ప్రాణం మీ చేతుల్లో ఉంటుంది. దీన్ని మీరు మాంజా అని కూడా అంటారు. మరి నన్ను ఎగురేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి.

1) పతంగులు ఒకే ఆకారంలో ఉంటాయి.

______________________

2) పతంగులకు అసలు తోకలు ఉండవు.

______________________

3) కాలం ఎంత మారినా పతంగులలో ఏ మార్పు రాలేదు.

______________________

4) పతంగికి శివరాత్రి పండుగ అంటే చాలా ఇష్టం.

______________________

5) పతంగికి ప్రాణాధారమైన దారాన్ని సుతిలి అంటారు.

______________________

### ఇ) కింది పేరా చదువండి. ప్రశ్నలకు జవాబులను రాయండి.

తెలంగాణలో అతి ప్రాచీనమైన ఒక జానపద చిత్ర కళ 'నకాషీ కళ'. అప్పటి రాజులను, నవాబులను మెప్పించిన కళ నకాషీ చిత్రకళ. టి.వి., సినిమా మాధ్యమాలు లేని ఆ రోజుల్లో ప్రజలకు వినోదాన్ని, విద్యను, కాలక్షేపాన్ని అందించింది. రామాయణం, మహాభారతం, భాగవతంలతో పాటు, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు చెందిన కథలను తెలియ చెప్పేందుకు కాన్వాస్ గుడ్డపై చిత్రించిన బొమ్మల పటాన్ని ఉపయోగించేవారు. ఇలా పటంపై కథలకు అనుగుణమైన బొమ్మలను కాన్వాస్ గుడ్డపై చిత్రించేవారే నకాషీలు. వీరు మునుపటి వరంగల్ జిల్లా చేర్యాల, వేములవాడ మండలంలోని తిప్పాపురం, అనుపురం గ్రామాల్లో ఉన్నారు.

SCERT TELANGANA

కథకులు తాము చెప్పబోయే కథకు సంబంధించిన చిత్రపటాన్ని గుండ్రంగా చుట్టి కథను చెపుతూ తాము చెప్పే సన్నివేశానికి సంబంధించిన దృశ్యం వచ్చేలా దానిని తిప్పుతుంటారు. అందువల్ల దీనిని స్క్రోల్ పెయింటింగ్ అని కూడా అంటారు. కాని ప్రస్తుతం ఆ కళకు ఆదరణ తగ్గిపోయి ఈ నకాషీ చిత్రాలను ఇళ్ళల్లో, ఐదు నక్షత్రాల హోటళ్ళలో గోడలకు అలంకరించే వాల్ పెయింటింగ్స్‌లా వాడుతున్నారు.

1) నకాషీ చిత్రకళ అంటే ఏమిటి?

______________________________

2) నకాషీలు అని ఎవరిని అంటారు?

______________________________

3) నకాషీ కళాకారులు ఏ ప్రాంతంలో ఉన్నారు?

______________________________

4) నకాషీ చిత్రకళలో ఏమేం కథలు ఉంటాయి?

______________________________

5) పై పేరాకు ఒక శీర్షిక పెట్టండి.

______________________________

## III సొంతంగా రాయడం

### అ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1) నిర్మల్ బొమ్మల చరిత్ర గురించి రాయండి.

2) నిర్మల్ బొమ్మలను ఎలా తయారుచేస్తారు?

3) మీకు ఇష్టమైన బొమ్మల గురించి రాయండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2022-23

## IV సృజనాత్మకత

**అ) నిర్మల్ కొయ్య బొమ్మలు తమ గురించి తాము చెప్పుకున్నాయి కదా! మీరైతే ఆ బొమ్మలతో ఏం మాట్లాడతారు? ఊహించి సంభాషణలు రాయండి.**

నిర్మల్ బొమ్మలు : బాగున్నారా పిల్లలూ!

పిల్లలు : బాగున్నాం మీరు చాలా అందంగా ఉన్నారు. మిమ్మల్ని దేనితో తయారుచేస్తారు?

నిర్మల్ బొమ్మలు : ______________________

పిల్లలు : ______________________

నిర్మల్ బొమ్మలు : ______________________

పిల్లలు : ______________________

నిర్మల్ బొమ్మలు : ______________________

పిల్లలు : ______________________

## V పదజాలం

**అ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాలను గుర్తించండి.**

1) తోలు బొమ్మలాట చూడటానికి పిల్లలు ఎంతో <u>ఉబలాట</u> పడుతున్నారు. ( )

ఎ) విసుగుచెందు బి) ఆరాటం సి) నీరసపడు

2) రామయ్య కుండలు చేయడాన్ని విజయ్ <u>ఆసక్తి</u>గా గమనిస్తున్నాడు. ( )

ఎ) కుతూహలంతో బి) నిర్లక్ష్యంగా సి) విసుగుగా

3) మట్టి వినాయకుడి బొమ్మను <u>జీవం ఉట్టిపడే</u>లా తయారుచేసారు. ( )

ఎ) వికారంగా బి) లావుగా సి) సహజంగా

SCERT TELANGANA

**ఆ) కింది ఆధారాలతో పదాలను రాయండి. ప్రతి పదానికి చివర "కారం" ఉండాలి.**

1) ఉదా : రూపం - ఆ కారం

2) సహాయం చేయడం - ☐ ☐ కారం

3) ప్రేమ, వాత్సల్యం - ☐ ☐ కారం

4) ఎగతాళి చేయడం - ☐ ☐ కారం

5) ఒప్పుకోవడం - ☐ ☐ కారం

6) పొగరుబోతుతనం - ☐ ☐ కారం

**ఇ) కింది పదాలను తిరగేసి రాయండి. రెండు పదాలకు అర్థాలేమిటో చర్చించండి. తెలియని వాటిని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొండి.**

ఉదా : టపా - పాట

1) రుచి - ____________ 5) చిలిపి - ____________

2) పడగ - ____________ 6) కలప - ____________

3) దినం - ____________ 7) పడక - ____________

4) కరచు - ____________ 8) తడుము - ____________

## VI భాషను గురించి తెలుసుకుందాం

**అ) కింది పేరాలను చదువండి. ( ? ) ఈ గుర్తుకు '◯' చుట్టండి.**

రాధ సెలవుల్లో తాతయ్య గారి ఇంటికి వెళ్ళింది. దారిలో సీతమ్మ ఎదురయ్యింది. "ఎవరు పాపా నీవు? ఎవరింటికి పోవాలె? నీ పేరేమిటి? మీది ఏ ఊరు?" అంటూ ప్రశ్నించింది. రాధ చిరునవ్వుతో జవాబు చెప్పింది.

పిల్లలూ! నేను ( ? ) వాక్యం చివర ఉంటానని గుర్తించారు కదా! నన్ను ( ? ) "ప్రశ్నార్థక చిహ్నం" అంటారు. నేను ( ? ) వాక్యాలకు చివరన ఉంటే ఆ వాక్యాలను "ప్రశ్నార్థక వాక్యాలు" అంటారు.

SCERT TELANGANA

ఆ) కింది పేరాలను చదువండి. ( ! ) ఈ గుర్తుకు '◯' చుట్టండి.

టీచర్ మమతను ఎక్కడికి వెళ్ళావని అడిగింది. "జూకు వెళ్ళాం టీచర్. అబ్బో! జూ ఎంత పెద్దగా ఉన్నదో! రకరకాల జంతువులు, పక్షులు చూశాం." అన్నది మమత. "ఏయే జంతువులు చూశారు?" అని అడిగింది టీచర్. "పెద్దపులి, ఏనుగు, సింహాలను చూశాం టీచర్! బాబోయ్! వాటిలో ఏనుగు ఎంత పెద్దగా ఉందో!" అన్నది మమత. "అట్లాగా! అంత బాగున్నాయా జంతువులన్నీ!" అన్నది టీచర్.

పిల్లలూ! నేను ( ! ) ఆశ్చర్యకరమైన వాక్యాల చివర ఉంటానని గుర్తించారు కదా! నన్నేమంటారో తెలుసా? నన్ను ( ! ) "ఆశ్చర్యార్థక చిహ్నం" అంటారు. ఈ గుర్తు చివరగల వాక్యాలను "ఆశ్చర్యార్థక వాక్యాలు" అంటారు. సంబోధన, ఆశ్చర్యం, సంతోషం, భయం మొదలైన భావాలను తెలిపే పదాల తర్వాత కూడా నన్ను ( ! ) ఉపయోగిస్తారు.

ఇ) ఇంతకుముందు వచ్చిన పాఠాలలో " ! ", " ? " గుర్తులు ఎక్కడెక్కడ ఉన్నవో గుర్తించి ఆ వాక్యాల కింద గీత గీయండి. 5 వాక్యాలను రాయండి.

## VII ప్రాజెక్టుపని

నిర్మల్ బొమ్మలు ఎలా తయారౌతాయో తెలుసుకొన్నారు కదా! రంగు కాగితాలు ఉపయోగించి మీకు నచ్చిన బొమ్మలను తయారుచేయండి. తరగతిలో ప్రదర్శించండి. ఎలా తయారుచేశారో చెప్పండి.

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | బొమ్మల గురించి, నాకిష్టమైన బొమ్మల గురించి చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | పేరా చదివి ప్రశ్నలకు జవాబులు గుర్తించగలను. | ఔను / కాదు |
| 3) | నిర్మల్ బొమ్మల గురించి సొంతంగా రాయగలను. | ఔను / కాదు |
| 4) | బొమ్మలతో పిల్లల సంభాషణ రాయగలను. | ఔను / కాదు |
| 5) | ఆధారాలతో పదాలు రాయగలను. | ఔను / కాదు |
| 6) | ' ! ', ' ? ' గుర్తులను గుర్తించగలను. | ఔను / కాదు |

**మంచి మాట**

మన కళలు మన సంస్కృతికి చిహ్నాలు.
మన గొప్పతనాన్ని తెలుపుతాయి.

SCERT TELANGANA

# 6. శతక పద్యాలు

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.




**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

* బొమ్మలో ఎవరెవరు ఉన్నారు? వారు ఏమి చేస్తున్నారు?
* మీరెప్పుడైనా అలాంటి స్థలానికి వెళ్ళారా? దానిని ఏమంటారు?
* పాటలు / గేయాలతోపాటు ఇంకా ఏమి నేర్చుకోవాలి?



**విద్యార్థులకు సూచనలు**

☞ పాఠంలోని బొమ్మలు చూడండి. మాట్లాడండి.

☞ మీ ఉపాధ్యాయిని పద్యాలు చదువుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.

☞ పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.

☞ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా 'పదాలు-అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2022-23

1) కూరిమి గల దినములలో
నేరములెన్నడును గలుగనేరవు మఱియా
కూరిమి విరసంబైనను
నేరములే తోచుచుండు నిక్కము సుమతీ!

**- బద్దెన**



తాత్పర్యము : సుమతీ! స్నేహంగా ఉన్నప్పుడు ఒకరి తప్పులు మరొకరికి తెలియవు. ఒకవేళ తెలిసినా వాటిని పట్టించుకోరు. లెక్కపెట్టరు. ఆ ఇద్దరి మధ్య స్నేహం చెడిపోయినప్పుడు స్నేహితుడు చేసిన మంచిపని కూడ చెడ్డగా కనపడుతుంది. ఇది నిజము.

SCERT TELANGANA



2) ఎప్పుడు సంపద కలిగిన
నప్పుడు బంధువులు వత్తురది యెట్లన్నన్
దెప్పలుగ చెరువు నిండిన
కప్పలు పదివేలు జేరు గదరా సుమతీ!

**- బద్దెన**

తాత్పర్యము : సుమతీ! చెరువు ఎండిపోయినప్పుడు కప్పలు మనకు కనిపించవు. చెరువు నీటితో నిండినప్పుడు కప్పలు వేలకువేలు వచ్చి అందులో చేరుతాయి. అదే విధంగా మన వద్ద ధనం లేనప్పుడు చుట్టాలు మనను పలకరించరు. కానీ మనకు సంపద వచ్చినప్పుడు వారే మళ్ళీ మన వద్దకు వస్తారు.

3) తప్పులెన్నువారు తండోపతండంబు
ఉర్విజనులకెల్ల నుండుదప్పు
తప్పులెన్నువారు తమతప్పులెరుగరు
విశ్వదాభిరామ వినురవేమ!

**– వేమన**



తాత్పర్యము : ప్రపంచంలో తప్పుచేయని మనిషి ఉండడు. ఎదుటివారి తప్పులను లెక్కించేవారే ఎక్కువ. ఎవరి తప్పులను వారు గుర్తించరు. తప్పులు లెక్కపెట్టడం చాలా సులభమైన పని. ఎవరి తప్పు వారు తెలుసుకోవడం ముఖ్యం అని ఈ పద్య భావం.



4) అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా!
విశ్వదాభిరామ వినురవేమ!

**– వేమన**

తాత్పర్యము : కంచు, బంగారం రెండూ లోహాలే. కంచును మోగిస్తే శబ్దం ఎక్కువగా వస్తుంది. కానీ బంగారాన్ని మోగించినప్పుడు తక్కువ శబ్దం వస్తుంది. చెడ్డవాడి మాటలు కంచు శబ్దంవలె ఉంటాయి. బంగారం వంటి మంచివాడు నిదానంగా, ఆచితూచి మాట్లాడుతాడు.

SCERT TELANGANA



5) పనులెన్ని కలిగి యున్నను
దినదినమున విద్యపెంపు ధీయుక్తుడవై
వినగోరుము సత్కథలను
కని విబుధులు సంతసించు గతిని కుమారా!

**- పక్కి అప్పల నరసయ్య**



తాత్పర్యము : ఓ కుమారా! నీకు పనులతో తీరిక లేకపోవచ్చు. అయినప్పటికీ విద్యను పెంచుకోవాలనే బుద్ధితో ప్రతి రోజు మంచి కథలను వినాలి. కథలు నీకు కావలసినంత జ్ఞానాన్ని ఇస్తాయి. జ్ఞానం పొందిన నిన్ను చూసి పెద్దలు సంతోషంతో మెచ్చుకుంటారు.



6) కల్లలగు మాటలాడకు
యెల్ల జనంబులకు వేగ హృదయము కదురం
జిల్లగ బల్కుము నీకది
తెల్లము రహి గీర్తిగాంచు తెరగు కుమారా!

**- పక్కి అప్పల నరసయ్య**

తాత్పర్యము : ఓ కుమారా! ఎప్పుడు కూడ అబద్ధం చెప్పకు. అందరి మనస్సులు సంతోషించేటట్లు మాట్లాడు. అప్పుడు నీకు సులభంగా కీర్తి లభిస్తుంది.

SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) పాఠంలోని పద్యాలను కంఠస్థం చేయండి. వాటిని రాగయుక్తంగా చదువండి.

ఆ) పద్యాలను నేర్చుకున్నారు కదా! వాటి తాత్పర్యాలను సొంతమాటల్లో చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) కింది పద్య పాదాలను సరిచేసి రాయండి.

| | |
|---|---|
| కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా | ________________ |
| విశ్వదాభిరామ వినురవేమ | ________________ |
| సజ్జనుండు పల్కు చల్లగాను | ________________ |
| అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను | ________________ |

ఆ) కింది పద్యాన్ని పూరించండి.

ఎప్పుడు సంపద ________________

________________

________________

________________

ఇ) కింది వాక్యాల ఆధారంగా వాటికి చెందిన పద్యపాదాలను రాయండి.

1) చెరువు నీటితో నిండినప్పుడు కప్పలు వచ్చి చేరుతాయి.

2) ప్రతి మనిషిలోను తప్పులు ఉంటాయి.

3) ప్రతి రోజు మంచి కథలను వినాలి.

4) అబద్ధాలు చెప్పకూడదు.

SCERT TELANGANA

ఈ) కింది గేయం చదవండి. ఇచ్చిన పదాలను జతపరచి రాయండి.

ఆటలు ముద్దు – పాటలు ముద్దు
వేషము ముద్దు – భాషలు ముద్దు
చదువులు ముద్దు – సౌఖ్యం ముద్దు
ఆలన ముద్దు – పాలన ముద్దు
పాడి ముద్దు – పంటలు ముద్దు
పాప ముద్దు – పలుకులు ముద్దు

| | |
|---|---|
| ఉదా: ఆటలు | భాషలు |
| చదువులు | పంటలు |
| పాడి | పాలన |
| పాప | పాటలు |
| వేషము | సౌఖ్యం |
| ఆలన | పలుకులు |

## III సొంతంగా రాయడం

అ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1) ఇతరుల తప్పులను ఎందుకు ఎత్తిచూపకూడదు?

2) మంచి కథలను ఎందుకు వినాలి?

3) మంచిగా మాట్లాడడం అంటే ఏమిటి?

## IV సృజనాత్మకత

అ) పద్యాల ఆధారంగా సూక్తులను రాయండి. తరగతి గదిలో ప్రదర్శించి, వినిపించండి.

## V పదజాలం

అ) కింది పదాలను చదవండి. వాటి వ్యతిరేకార్థక పదాలను రాయండి.

1) తప్పు × ____________

2) మంచి × ____________

3) అబద్ధం × ____________

4) కీర్తి × ____________

5) సంతోషం × ____________

SCERT TELANGANA

### ఆ) ఇచ్చిన ఆధారాల సహాయంతో గడులను నింపండి. వచ్చిన పదాన్ని చదువండి.

1) సంపదకు మరో పేరు - ధ ☐

2) అడవిని ఇలా కూడా అంటారు - వ ☐

3) ప్రజలు - జ ☐

4) ఎంతో గొప్ప - ఘ ☐

5) మనిషికి ఉండాల్సిన లక్షణం - మంచిత ☐

## VI భాషను గురించి తెలుసుకుందాం

### అ) కింది వాక్యాలను చదువండి. క్రియా పదాల కింద గీత గీయండి.

1) రాణి అన్నం తింటున్నది.

2) లాస్య బొమ్మ గీసింది.

3) జానకి రేపు బడికి వస్తుంది.

'గీసింది, తింటున్నది, వస్తుంది' ఈ క్రియాపదాల మధ్య తేడాను గమనించారా!

'గీసింది', ఈ పదం జరిగిపోయిన పనిని తెలుపుతుంది కదా! ఇట్లా జరిగిపోయిన పనిని గురించి తెలిపే క్రియా పదాలున్న వాక్యాలను **'భూత కాలపు వాక్యాలు'** అంటారు.

'తింటున్నది', ఈ పదం జరుగుతున్న పనిని తెలుపుతుంది కదా! ఇట్లా జరుగుతున్న పనిని గురించి తెలిపే క్రియా పదాలున్న వాక్యాలను **'వర్తమానపు కాలపు వాక్యాలు'** అంటారు.

'వస్తుంది', ఈ పదం జరుగబోయే పనిని తెలుపుతుంది కదా! ఇట్లా జరుగబోయే పనిని గురించి తెలిపే క్రియా పదాలున్న వాక్యాలను **'భవిష్యత్ కాలపు వాక్యాలు'** అంటారు.

SCERT TELANGANA

ఆ) కింది వాక్యాలను చదువండి. వాక్యాలు ఏ కాలంలో ఉన్నాయో రాయండి.

1) థామస్ ఐస్‌క్రీం తిన్నాడు.

______________________

2) సుల్తానా సేమియా చేస్తున్నది.

______________________

3) సాహితి సాయంత్రం ఇంటికి వస్తుంది.

______________________

## VII ప్రాజెక్టుపని

ఏవైనా ఐదు శతక పద్యాలు సేకరించండి. వాటిని కంఠస్థం చేసి తరగతి గదిలో వినిపించండి.

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | పద్యాలు కంఠస్థం చేసి రాగయుక్తంగా చదువగలను. | ఔను / కాదు |
| 2) | పద్యపాదాలు సరిచేసి రాసి, పద్యాన్ని పూరించగలను. | ఔను / కాదు |
| 3) | ప్రశ్నలకు జవాబులను సొంతంగా రాయగలను. | ఔను / కాదు |
| 4) | వ్యతిరేక పదాలు రాయగలను, సూచనల ఆధారంగా గళ్ళను నింపగలను. | ఔను / కాదు |
| 5) | పద్య భావాలను అర్థం చేసుకొని సూక్తులను రాయగలను. | ఔను / కాదు |
| 6) | భూత, భవిష్యత్తు, వర్తమాన కాలానికి చెందిన వాక్యాలను గుర్తించగలను. | ఔను / కాదు |

మంచి మాట


సమస్త శక్తి మీలో ఉంది. మీరు ఏదైనా చేయగలరు. అన్నింటిని సాధించగలరు.

– వివేకానంద

SCERT TELANGANA

# ౭. సంక్రాంతి సందేశం

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

- పై బొమ్మలో ఏమి చేస్తున్నారో చెప్పండి?
- మీరు హోళీ పండుగను ఎలా జరుపుకుంటారో చెప్పండి.
- రంగులతో మీరు ఏం చేస్తారో చెప్పండి?



**విద్యార్థులకు సూచనలు**

- పాఠంలోని బొమ్మలు చూడండి. మాట్లాడండి.
- మీ ఉపాధ్యాయిని గేయాన్ని చదువుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడుగండి. లేదా 'పదాలు-అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2022-23

SCERT TELANGANA

సంక్రాంతి పండుగ వస్తున్నది సందేశం తెస్తున్నది
సరికొత్త జీవితమును సాధించగ నడువమన్నది ॥ సంక్రాంతి ॥

పాత చేదు జ్ఞాపకాల పాతివేసి బ్రతుకునింక
సార్థకమ్ము చేయుటకై సాగవలయునని యన్నది ॥ సంక్రాంతి ॥

ముగ్గులోని అందానికి మురియబోకుగాని దాని
ముడుల వలెనె జీవితాన సుడులున్నవి కనుమన్నది ॥ సంక్రాంతి ॥

తిలలు బెల్లమెల్లరుకును తినుటకీయ చాలదోయి
తీపి మనసు సాధించుట నేర్చుకొనిన మేలన్నది ॥ సంక్రాంతి ॥

మనషులంత కలిసి మెలిసి మనుగడ ఒకరోజైనను
మంచిని సాధించాలని మరల త్వరగ వస్తున్నది ॥ సంక్రాంతి ॥

– వాసాల నరసయ్య
(బాలగేయ కుసుమాలు)



SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి.

ఆ) సంక్రాంతి పండుగ గురించి తెలుసుకున్నారు కదా! మీరు జరుపుకునే పండుగల గురించి మాట్లాడండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) గేయంలో వస్తున్నది, తెస్తున్నది, ........... వంటి ప్రాస పదాలు ఉన్నాయి. వాటిని గుర్తించి రాయండి.

_______________ _______________ _______________

ఆ) కింది పదాలను చదువండి. వీటిని సరిగ్గా రాస్తే పాఠంలోని గేయపాదాలవుతాయి. సరిగా రాయండి.

| | | | |
|---|---|---|---|
| కలిసిమెలిసి | ఒకరోజైనను | సాధించాలని | వస్తున్నది |
| మనుగడ | త్వరగ | మరల | మనుషులంత |

ఇ) కింది పేరాను చదువండి. గీత గీసిన పదాలు తారుమారై ఉన్నాయి. వాటిని ఉండవల్సిన చోట ఉంచి చదువండి. తిరిగి రాయండి.

సోదరి సోదరుల ప్రేమకు <u>మిఠాయిలు</u> రాఖీ పండుగను జరుపుకుంటారు. దీనినే <u>ఆనందంతో</u> అని కూడా అంటారు. తమ సోదరులకు, సోదరి రాఖీ కట్టి <u>ప్రతీకగా</u> తినిపిస్తుంది. రాఖీ కట్టిన సోదరికి తగిన <u>శ్రావణమాసంలో</u> ఇస్తూ సోదరుడు ఆశీర్వదిస్తాడు. ఇది <u>రక్షాబంధన్</u> వస్తుంది. దీనినే రాఖీపూర్ణిమ, శ్రావణ పూర్ణిమ అని పిలుస్తూ <u>బహుమానం</u> ఈ పండుగను జరుపుకుంటారు.

## III సొంతంగా రాయడం

అ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1) మీకు ఏ పండుగ అంటే ఇష్టం? ఎందుకు?

2) బ్రతుకును సార్థకం చేసుకోవడానికి ఏం చేయాలి?

3) కొత్త జీవితం సాధించుట అంటే ఏమిటి?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2022-23

SCERT TELANGANA

## IV సృజనాత్మకత

అ) మీ స్నేహితులకు వారికి ఇష్టమైన పండుగ సందర్భంగా ఇవ్వడానికి గ్రీటింగ్ కార్డును తయారుచేయండి. దానిని తరగతిలో ప్రదర్శించండి.

## V పదజాలం

అ) కింది పదాలలో మొదటి అక్షరం తొలగించి, వచ్చిన పదాలను రాయండి

ఉదా : తామర – మర

| | | | |
|---|---|---|---|
| దవనం | వసంత | శనగ | తక్షణం |
| నిదానం | గమనం | గోపురం | నికరం |
| శీతలం | సారంగం | జూకాలు | మనది |

ఆ) కింది పదాలలో చివరి అక్షరం తొలగించగా ఏర్పడే పదాలను రాయండి.

ఉదా : కలశం – కల

| | | | |
|---|---|---|---|
| సంతకం | కందకం | జీవితం | భీమారం |
| పారడం | నగరం | జావళి | పావురం |

ఇ) కింది పదాలకు అర్థాలను రాయండి. ఇచ్చిన పదాలతో సొంత వాక్యాలను రాయండి.

1) సందేశం : ______________ ______________________________

2) సాధించుట : ______________ ______________________________

3) మేలు : ______________ ______________________________

4) మనుగడ : ______________ ______________________________

ఈ) కింది పదాలను చూడండి. పదంలోని గీతగీసిన చివరి రెండు అక్షరాలతో ఏర్పడే పదం చదువండి. అలాంటి పదాలు వచ్చేలా మరికొన్ని పదాలను రాయండి.

1) ఆహారం విహారం ______________ ______________

2) మమకారం ఉపకారం ______________ ______________

3) స్వదేశం ______________ ______________ ______________

SCERT TELANGANA

**ఉ) కింది వాక్యాలలో గీత గీసిన పదాల వచనాలను మార్చి వాక్యాన్ని తిరిగి రాయండి.**

ఉదా: అక్క <u>ముగ్గు</u> ను రంగులతో నింపింది.

అక్క <u>ముగ్గుల</u> ను రంగులతో నింపింది.

1) అన్నయ్య <u>అరిసె</u> తిన్నాడు.


2) నాన్న <u>గాలిపటం</u> కొన్నాడు.

3) బెలూన్ చివర <u>ముడి</u> వేస్తారు.

4) అమ్మ <u>బొమ్మ</u> తెచ్చింది.

5) పండుగలప్పుడు <u>తోరణం</u> కట్టుకుంటారు.

**ఊ) పండుగకు సంబంధించిన పదాలు '◯' లో రాయండి.**




## VI భాషను గురించి తెలుసుకుందాం

**అ) కింది వాక్యాలను చదవండి. క్రియా పదాల ఆధారంగా ఆ వాక్యాలు ఏకాలానికి చెందినవో (      ) లో రాయండి.**

1) అరుణ ముగ్గుల పుస్తకం కొన్నది. (                    )

2) భువన సైకిల్ తొక్కుతూ ఉన్నది. (                    )

3) జలీల్ పడవలు చేస్తున్నాడు. (                    )

4) రహీం శనివారం వస్తాడు. (                    )

SCERT TELANGANA

5) బడిలో ఆటల పోటీలు జరుగుతున్నవి. (　　　　　　)

6) నిఖిల్ ఉద్యోగం కోసం బెంగుళూరుకు వెళుతాడు. (　　　　　　)

7) సలోమి మొక్కలు నాటింది. (　　　　　　)

8) అబ్రహం ఎల్లుండి ముంబయి నుండి వస్తాడు. (　　　　　　)

**ఆ) భూత, భవిష్యత్తు, వర్తమాన కాలాలకు చెందిన (6) వాక్యాలను రాయండి.**

## VII ప్రాజెక్టుపని

**రకరకాల ముగ్గులను సేకరించండి. తరగతిలో ప్రదర్శించండి. అలాగే మీరు ఏదైన ఒక ముగ్గు గీయండి. దానిలో రంగులు నింపండి. ప్రదర్శించండి.**

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | గేయాన్ని రాగయుక్తంగా పాడగలను, మేము జరుపుకొనే పండుగ గురించి చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | తారుమారైన పదాలను సరిచేసి గేయపాదాలను రాయగలను. | ఔను / కాదు |
| 3) | ఇష్టమైన పండుగ గురించి సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4) | గ్రీటింగ్ కార్డును తయారుచేయగలను. | ఔను / కాదు |
| 5) | సూచనలకు అనుగుణంగా పదాలను రాయగలను. వచనాలను మార్చి వాక్యాలను రాయగలను. | ఔను / కాదు |
| 6) | వాక్యాలలోని క్రియాపదాల ఆధారంగా కాలాలను గుర్తించి రాయగలను. | ఔను / కాదు |

### మంచి మాట

గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకోవాలి.

దానిని సాధించుటకు ప్రయత్నించాలి.

– ఎ.పి.జె.అబ్దుల్ కలాం

SCERT TELANGANA

# 8. కనువిప్పు

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.



### ప్రశ్నలకు జవాబులు చెప్పండి

* పై బొమ్మలో ఏమేమి కనిపిస్తున్నాయి?
* పై బొమ్మలో పిల్లలు ఏం చేస్తున్నారు?
* మీకు తెలిసిన కొన్ని మొక్కల పేర్లు చెప్పండి.



### విద్యార్థులకు సూచనలు

☞ పాఠంలోని బొమ్మలు చూడండి. మాట్లాడండి.

☞ మీ ఉపాధ్యాయిని పాఠం చదువుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.

☞ పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.

☞ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడగండి. లేదా 'పదాలు-అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA

పూర్వం చందనగిరి రాజ్యాన్ని చంద్రసేనుడనే మహారాజు పాలించేవాడు. అతని కుమారుడు ప్రసేనుడు. ఒకనాడు ప్రసేనుడు వేటకై పరివారంతో బయలుదేరాడు. ఒక అడవి పందిని తరుముకుంటూ పరివారానికి దూరమైపోయాడు.

ప్రసేనుడు దానిని చంపి, తిరిగి గుర్రంపై బయలుదేరాడు. అంతలోనే చీకటి పడింది. నల్లని మేఘాలు ఆకాశాన్నంతా కప్పివేయుటచే కారు చీకట్లు కమ్ముకున్నాయి. సుడిగాలితో జడివాన ప్రారంభమైంది. ఇంతలో పెనుగాలికి ఒక పెద్ద చెట్టు ప్రసేనుడిమీద పడింది. దాంతో ప్రసేనుడు తీవ్రంగా గాయపడి స్పృహతప్పాడు. ఈ లోపల ప్రసేనుడి కోసం గాలిస్తున్న సైన్యం అతడిని గుర్తించి నగరానికి చేర్చింది.

ఈ విషయం తెలుసుకున్న చంద్రసేన మహారాజు ప్రమాదానికి కారణం పెద్ద చెట్టు అని భావించి రాజ్యంలోని చెట్లన్నిటినీ కొట్టివేయమని ఆజ్ఞాపించాడు. రాజాజ్ఞతో ప్రజలు నివ్వెరపోయారు. కానీ భయపడి చెట్లను కొట్టివేశారు. రాకుమారునికి వైద్యం చేయడానికి ఆస్థాన వైద్యుడైన రామాచారిని పిలిపించారు. రాజవైద్యుడు ప్రసేనుడిని పరీక్షించి "మహారాజా! ప్రసేనుడు మామూలు మనిషి కావాలంటే సంజీవని మొక్క కావాలి. దానిని తెప్పించండి" అన్నాడు. అందుకు చంద్రసేనుడు ఉగ్రుడై "మొక్కల గురించి నాకు చెప్పకండి. వాటివల్లనే మా రాకుమారుడికి ఈ ఆపద సంభవించింది" అంటూ మండిపడ్డాడు!

SCERT TELANGANA



అప్పుడు రామాచారి "మహారాజా! ఇతడు మామూలు మనిషి కావాలంటే ఆ మొక్క తప్ప మరో మార్గం లేదు. కనీసం పొరుగు రాజ్యం నుంచైనా తెప్పించండి" అన్నాడు. అందుకు కూడా రాజు అంగీకరించలేదు. దాంతో రాజవైద్యుడు మిన్నకుండిపోయాడు.

రాజ్యంలో చెట్లను నరికివేయడంతో వర్షాలు లేక తీవ్రమైన కరువు వచ్చింది. ప్రజలు ఆకలితో అలమటించారు. ఎక్కడ చూసినా హాహాకారాలే! రాకుమారుడి పరిస్థితి రోజు రోజుకూ క్షీణించసాగింది. దీనితో మహారాజు మళ్ళీ రాజవైద్యుడిని పిలిపించి వైద్యం చేయమని వేడుకున్నాడు.

రాజవైద్యుడి వైద్యంతో కొద్దిరోజులకే రాకుమారుడు మామూలు మనిషైనాడు. రాజుగారు ఆనందంతో రాజవైద్యుడైన రామాచారితో "అపర ధన్వంతరీ! నీవు మా రాకుమారుడిని మామూలు మనిషిగా చేసినందుకు సంతోషిస్తున్నాం! మీకేం కావాలో కోరుకోండి" అన్నాడు.

అప్పుడు రాజవైద్యుడు "మహారాజా! నేను ఒకే ఒక్క కోరిక కోరుతాను. దానిని తమరు తీరుస్తారో! లేదో! అని సందేహం వెలిబుచ్చాడు. అందుకు రాజు "చెప్పండి. మీరేం అడిగినా ఇస్తాను. చివరికి నా రాజ్యంలో సగభాగం అయినా సరే! మా రాకుమారుని బ్రతికించినందుకు మీకు మేము ఎంతైనా ఋణపడ్డాం" అన్నాడు. అప్పుడు రామాచారి "మీరు మొక్కలను నాటించి చెట్లను పెంచాలి మహారాజా!" అన్నాడు.

"ఏమిటీ! మీకేమన్నా మతిపోయిందా అలా అడిగారు. నా కుమారుని గాయాలకు కారణమైన ఈ చెట్లను పెంచమంటారా? ఇదేనా మీ కోరిక?" అన్నాడు. "అవును మహారాజా! మీరు నన్ను క్షమించాలి. నేను మీకు తెలియకుండా పొరుగు రాజ్యంలోనున్న మా బంధువుల ఇంట్లోని సంజీవని మొక్కను తెప్పించాను. మీ కుమారునికి చికిత్స చేశాను. అందువల్లనే అతను మామూలు మనిషైనాడు. నాలుగు రోజులు ఆలస్యమైతే రాకుమారుడు మనకు దక్కేవాడు కాదు." అని అన్నాడు. నేను వైద్యం చేసింది మొక్కతోనే! ఈ సృష్టిలో ఔషధ గుణాలు గల మొక్కలు, చెట్లు అనేకం ఉన్నాయి. ఇవి మనకు నీడను, ప్రాణవాయువును, ఫలాలను ఇస్తున్నాయి. చివరికి అది ఎండిపోయి కూడా మనకు

SCERT TELANGANA


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2022-23

కలపను ఇస్తున్నాయి. అలాంటి త్యాగమూర్తులైన చెట్లను నరికించి మీరు ప్రకృతికి మహాద్రోహం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేశారు” అన్నాడు.

దాంతో మహారాజుకు జ్ఞానోదయమైంది. “నా కళ్ళు తెరిపించారు. నేను చేసిన పనికి సిగ్గుపడుతున్నాను. నాకు కనువిప్పు కలిగింది. నిస్వార్థపరులైన మీరు ఈ చిన్న కోరిక కోరడం లోకోపకారం కోసమే గదా!” అని అన్నాడు. వెంటనే రాజ్యంలో అందరూ మొక్కలు విధిగా నాటాలని, వాటిని కాపాడాలని ప్రకటించాడు. ఎవ్వరు ఎక్కువ చెట్లు నాటితే వారిని తగిన విధంగా సన్మానిస్తామని కూడా ప్రకటించాడు. త్వరలోనే చందనగిరి రాజ్యం చెట్లతో కళకళలాడింది. ప్రజలంతా ఆనందించారు.

*– మూలం : ‘పక్షిసాక్ష్యం’ కథల సంపుటిలోని ‘త్యాగమూర్తులు’ కథ ఆధారంగా*

## భాషాసామర్థ్యాల సాధన

### I వినడం–ఆలోచించి మాట్లాడడం

అ) కనువిప్పు కథను సొంతమాటల్లో చెప్పండి.

### II ధారాళంగా చదువడం – అర్థం చేసుకోవడం

అ) పాఠం చదువండి. కింది విషయాలు ఏయే పేరాల్లో ఉన్నాయో గుర్తించండి. ఆ పేరా సంఖ్యను పట్టికలో రాయండి.

| విషయం | పేరా సంఖ్య |
|---|---|
| కరువు గురించి | |
| ప్రసేనుడి గాయం నయం కావడం | |
| రాజుకు కనువిప్పు కలగడం | |
| చెట్లను కొట్టివేయమని రాజు ఆజ్ఞ ఇవ్వడం | |
| ప్రసేనుడు గాయపడడం | |



SCERT TELANGANA

## ఆ) కింది పేరాను చదువండి. ప్రశ్నలకు జవాబులను రాయండి.

రాష్ట్రపతి భవన్‌లోని పద్మ అవార్డుల ప్రదానోత్సవం సమయంలో 'తులసిగౌడ' అని పేరు పిలువగానే... సంప్రదాయ దుస్తుల్లో కాళ్ళకు చెప్పులు కూడా లేని ఓ 76 ఏళ్ళ మహిళ నడుచుకుంటూ వచ్చింది. దర్బార్ హాల్‌లోని వారందరూ ఆమెవైపు ఆశ్చర్యంగా, ఆనందంగా చూశారు. కర్ణాటకకు చెందిన తులసిగౌడ ఏకంగా 40 వేల వృక్షాలతో వన సామ్రాజ్యాన్నే సృష్టించింది. పర్యావరణానికి ఆమె చేసిన సేవకు కేంద్రప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. కర్ణాటకలోని అంకోలా తాలూకా హొన్నాలి గ్రామంలో గిరిజన కుటుంబంలో తులసిగౌడ జన్మించింది. చిన్నప్పటి నుండి అడవిలోనే గడిపింది. తనకు చిన్నతనం నుండి చెట్లంటే ప్రాణం. ఎన్నో రకాల మొక్కలు నాటేది. మొక్కలపై ఆమెకున్న ప్రేమను చూసిన అటవీశాఖ అధికారులు ఆమెను ఉద్యోగిగా నియమించారు. అరవై ఏళ్ళలో తులసిగౌడ నలభై వేలకుపైగా మొక్కలు నాటి వాటిని పెంచారు. చెట్ల జీవితకాలం.... ఔషధ గుణాల గురించి ఎవరు ఏది అడిగినా చటుక్కున చెపుతుంది. అందుకే పర్యావరణ వేత్తలు ఆమెను 'ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ ఫారెస్ట్' అని పిలుస్తారు. 76 ఏళ్ల వయసులోనూ అలసట చెందకుండా మొక్కలు నాటుతుంది. కన్నబిడ్డలా వాటిని పెంచుతుంది. తనకొచ్చే పింఛను డబ్బులను దీనికే ఖర్చు చేస్తున్నది. మొక్క నాటితే సంతృప్తిరాదు... అది మానుగా మారితేనే ఆనందం అని చెప్పే తులసిగౌడ జీవితం మనందరికీ ఆదర్శప్రాయం.

1) తులసిగౌడకు ఏమంటే ప్రాణం?

_______________________________________________

2) అటవీశాఖ అధికారులు తులసిగౌడకు ఎందుకు ఉద్యోగం ఇచ్చారు.

_______________________________________________

3) తులసిగౌడకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు అవార్డు ఇచ్చింది?

_______________________________________________

4) పర్యావరణ వేత్తలు తులసిగౌడను 'ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ ఫారెస్ట్' అని ఎందుకు పిలుస్తారు?

_______________________________________________

3) తులసిగౌడ జీవితం మనందరికీ ఎందుకు ఆదర్శప్రాయం?

_______________________________________________

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2022-23

## III సొంతంగా రాయడం

అ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.


1) ప్రసేనుడికి ఎందుకు వైద్యం చేయాల్సివచ్చింది?

2) చంద్రసేనుడికి కనువిప్పు ఎలా కలిగింది?

3) మనం చెట్లను ఎందుకు పెంచాలి?

## IV సృజనాత్మకత

అ) కింది బొమ్మను చూడండి. చిలుక, పాప ఏం మాట్లాడుకుంటున్నారో ఊహించి చెప్పండి. ఆ సంభాషణలను రాయండి.



SCERT TELANGANA

పాప : బాగున్నావా! చిలుకా! ____

చిలుక : ____

పాప : ____

చిలుక : ____

పాప : ____

చిలుక : ____

పాప : ____

## V పదజాలం

**అ) కింది పదాలకు అర్థాలను రాయండి. వాటితో సొంతవాక్యాలను రాయండి.**

1) పరివారం　2) గాలించడం　3) నివ్వెరపోవడం

4) సంభవించు　5) అలమటించు　6) జ్ఞానోదయం

**ఆ) కింది పదాలలో దాగి ఉన్న పదాలను రాయండి.**

1) "ఫలహారం" లో మెడలో వేసుకొనే నగ ____________

2) "మమకారం" లో ఉన్న రుచి ____________

3) "చెకోడి" లో గుడ్లు పెట్టేది ____________

4) "టమాట" లో మాట్లాడేది ____________

5) "మందారం" లో పూలు గుచ్చటానికి ఉపయోగపడేది ____________

**ఇ) కింది పేరాను చదువండి. ఖాళీలలో సరైన పదాలను ఊహించి రాయండి.**

సాయంత్రం ____________ వదిలారు. రేవాంశ్ ____________ బయలుదేరాడు. దారిలో ఒక కుక్కపిల్ల కాలికి ____________ తగిలి మూలుగుతూ కనిపించింది. రేవాంశ్ కుక్క పిల్లను ____________ తీసుకొనిపోయాడు. కుక్కకు తాకిన దెబ్బకు మందువేసి ____________ కట్టాడు. దానికి ____________ పెట్టాడు. ____________ పోశాడు. రెండు రోజుల్లో కుక్కపిల్ల ____________ మానిపోయింది. ప్రతిరోజు సాయంత్రం రేవాంశ్ ____________ తో ఆడుకొనేవాడు. రేవాంశ్‌కు ____________ అంటే చాలా ఇష్టం. దానికి రేవాంశ్ అంటే ____________.

## VI భాషను గురించి తెలుసుకుందాం

**అ) పాఠంలోని 1, 2, 3 వ పేరాల్లోని క్రియాపదాల కింద గీత గీయండి.**

వీటిలో 'పాలించేవాడు, బయలుదేరాడు, దూరమైపోయాడు, కమ్ముకున్నాయి' వంటి క్రియాపదాలున్నాయి కదా! అలాగే 'తరుముకుంటూ, చంపి, గాయపడి' వంటి క్రియాపదాలు కూడా ఉన్నాయి కదా! వీటి మధ్య తేడా ఏమిటి? ఆలోచించండి! చెప్పండి!

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2022-23

'పాలించేవాడు, బయలుదేరాడు' వంటి క్రియాపదాలు వాక్యభావాన్ని పూర్తయినట్లుగా తెలుపుతున్నాయి కదా! ఇట్లా వాక్యభావాన్ని పూర్తిగా తెలిపే క్రియాపదాలను **'సమాపక క్రియలు'** అంటారు.

'చంపి, గాయపడి' ఇటువంటి క్రియాపదాలు వాక్య భావాన్ని అసంపూర్తిగా తెలిపే క్రియాపదాలు. వీటిని **'అసమాపక క్రియలు'** అంటారు.

**ఆ) పాఠం చదువండి. మరికొన్ని సమాపక, అసమాపక క్రియాపదాలను వెతకండి. వాటిని రాయండి.**

## VII ప్రాజెక్టుపని

**చెట్ల గొప్పతనాన్ని తెలిపే ఏదైనా ఒక పాటను, పద్యాన్ని సేకరించండి. వాటిని చార్టుపై రాసి ప్రదర్శించండి. రాగయుక్తంగా చదివి వినిపించండి.**

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | కనువిప్పు కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | అపరిచిత పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 3) | చెట్లు పెంచడం వలన మనకు ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో రాయగలను. | ఔను / కాదు |
| 4) | బొమ్మను చూసి సంభాషణ రాయగలను. | ఔను / కాదు |
| 5) | పేరా చదివి ఖాళీలలో సరైన పదాలను ఊహించి రాయగలను. | ఔను / కాదు |
| 6) | సమాపక, అసమాపక క్రియలను గుర్తించగలను. | ఔను / కాదు |

### మంచి మాట


"వృక్షో రక్షతి రక్షితః"

చెట్టును మనం రక్షిస్తే అది మనలను రక్షిస్తుంది.

SCERT TELANGANA

# 9. రామప్ప

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

* బొమ్మలో ఏమేమి కనబడుతున్నాయి?
* టీచరు, పిల్లలంతా అక్కడికి ఎందుకు వెళ్ళి ఉంటారు?
* వాళ్ళు దేని గురించి ఏం మాట్లాడుకుంటున్నారు?



**విద్యార్థులకు సూచనలు**

- పాఠంలోని బొమ్మలు చూడండి. మాట్లాడండి.
- మీ ఉపాధ్యాయిని పాఠం చదువుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడుగండి. లేదా 'పదాలు-అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA

బడి ఆవరణలో పిల్లలంతా ఉత్సాహంగా ఉన్నారు. తాము కొత్త ప్రదేశాన్ని చూడబోతున్నామన్న విషయం వారిని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నది. అంతలోనే బడి దగ్గర ఆగిన బస్సును చూసి పిల్లలు కేరింతలు కొట్టారు.

పిల్లలందరూ బస్సు ఎక్కారు. బస్సు రామప్పకు బయలుదేరింది. దారి పొడవునా పిల్లల మాటలతో, పాటలతో వాతావరణం సందడిగా మారింది. బస్సు రామప్ప చేరుకున్నది. టీచర్ పిల్లలందరినీ కిందికి దిగమని చెప్పి గుడి ప్రాంగణంలోకి తీసుకువెళ్ళింది. "ఈ గుడి చాలా పురాతనమైనది. దీనిని క్రీ.శ.1213లో కాకతీయ రాజైన గణపతి దేవుని కాలంలో 'రేచర్ల రుద్రుడు' కట్టించాడు. దీనిని 'రామప్ప' అనే శిల్పి నిర్మించాడు కాబట్టి దీనికి రామప్పగుడి అనే పేరు వచ్చింది. ఈ గుడిలో ఉండే దేవుడు 'రామలింగేశ్వరుడు'. కాబట్టి దీనిని 'రామలింగేశ్వర ఆలయం' అని కూడా పిలుస్తారు." అని టీచర్ చెప్తుంటే పిల్లలందరూ వినసాగారు.



టీచర్ పిల్లలను గుడి మంటపంలోనికి తీసుకువచ్చింది. 'టీచర్! టీచర్! స్తంభాలపైన, దూలాలపైన, పైకప్పుపైన బొమ్మలు ఎంత బాగున్నాయో చూడండి' అన్న రోహిత్ మాటలతో పిల్లల ధ్యాసంతా శిల్పాలపైకి మళ్ళింది.


"అవును రోహిత్! బాగా గమనించావు. ఈ శిల్పాలను చాలా అందంగా చెక్కినారు. వందల ఏండ్లు గడిచినా అవి చెక్కుచెదరలేదు. మృదంగ వాద్యానికి నాట్యం చేస్తున్న స్త్రీ-పురుషుల శిల్పాలను చూడండి. ఎంత బాగున్నాయో! అదిగో ద్వారంపైన సింహాల వరుసలను చూడండి. ఇదిగో! ఈ పూల తీగలను చూడండి. ఎంత సహజంగా ఉన్నాయో!" అంటూ గోపికలు, కృష్ణుడు, సముద్ర మథనం, నటరాజు మొదలైన శిల్పాలను పిల్లలకు చూపించింది. వాటితోపాటు

SCERT TELANGANA

దేవాలయ మంటపంపై నాలుగు పక్కల ఉన్న పెద్ద నల్లరాతి నాట్యకత్తెల విగ్రహాలను చూపించింది. వీటితోపాటు నల్ల రాతి పలకలపై శిల్పులు చెక్కిన మదనిక, నాగిని శిల్పాలను కూడ పిల్లలు చూశారు.

'పిల్లలూ! ఇక రామలింగేశ్వర స్వామిని దర్శనం చేసుకుందాం పదండి' అని టీచర్ చెప్పడంతో పిల్లలంతా గర్భగుడి ముందుకువచ్చారు. పిల్లలూ! చూడండి. శివలింగం ఎత్తైన వేదికపై ఉంది. దీనిని నల్లని నునుపురాతితో చెక్కారు. దర్శనం చేసుకోండి అనడంతో పిల్లలు రామలింగేశ్వరుడిని దర్శనం చేసుకొని నంది మంటపంలోకి వచ్చారు.

"టీచర్! నంది నావైపే చూస్తున్నది" అంది అర్చన. "కాదు! నావైపే చూస్తున్నది" అన్నాడు సుధీర్. "పిల్లలూ! ఇక్కడి నంది ఏవైపు నుంచి చూస్తే ఆ దిక్కే చూస్తున్నట్లు అనిపిస్తుంది. దానిమెడ పట్టీలు, చిన్న చిన్న గంటలు ఎంత బాగా ఉన్నాయో గమనించారా!" అంది టీచర్. 'అవును టీచర్! నంది ఒక కాలును కొంచెంపైకెత్తి శివునివైపు చూస్తున్నట్లు ఉంది' లావణ్య మాటలతో పిల్లలంతా మరింత ఆసక్తితో నందిని పరిశీలించారు.



SCERT TELANGANA

పిల్లలందరినీ గుడి ఆవరణలో గుండ్రంగా కూర్చోబెట్టింది టీచర్. "పిల్లలూ! మరో ఆసక్తికరమైన విషయాన్ని చెబుతాను వినండి. ఇంత పెద్ద గుడి పునాదులను ఇసుకతో నిర్మించారు. గుడి గోపుర నిర్మాణానికి నీటిలో తేలియాడే ఇటుకలను ఉపయోగించారు. ఈ గుడికి ఇటీవలే (2020) ప్రపంచస్థాయి గుర్తింపు వచ్చింది. యునెస్కో వారసత్వ కట్టడాల జాబితాలో చోటు సంపాదించుకోవడం తెలంగాణకే గర్వకారణం" అన్న టీచర్ మాటలకు పిల్లలకు సంతోషం కలిగింది. అక్కడి నుంచి నేరుగా రామప్ప చెరువును చూశారు. గుడిని నిర్మించిన శిల్పి రామప్పను ప్రతిఫలంగా ఏమి కావాలని రేచర్ల రుద్రుడు అడిగాడట. దానికి రామప్ప నాకేమీ వద్దు చెరువు తవ్వించండి చాలు అన్నాడట. అందుకే రేచర్ల రుద్రుడు చెరువును తవ్వించాడు. దాని పేరు రామప్ప చెరువు. 'ఇది వేలాది ఎకరాల పంటపొలాలకు నీళ్లిస్తుంది. అప్పటికే సాయంత్రం కావడంతో అందరూ తిరిగి బస్సులో తమ ఊరికి బయలుదేరారు. ఊరికి చేరేవరకు బస్సులో రామప్ప ముచ్చట్లే ముచ్చట్లు!

## భాషాసామర్థ్యాల సాధన

### I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) 'రామప్ప చెరువు' గురించి విన్నారు కదా! చెరువువల్ల ఉపయోగాలు ఏమిటి? చెప్పండి.

ఆ) మీరు చూసిన పర్యాటక ప్రదేశాల గురించి సొంతమాటల్లో చెప్పండి.

### II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) పాఠం చదువండి. పాఠం ఆధారంగా కింది పట్టికను పూరించండి.

| | |
|---|---|
| రామప్ప గుడిని కట్టించిన రాజు | |
| రామప్ప గుడికి మరో పేరు | |
| నల్లని రాతి పలకలపై ఉన్న శిల్పాల పేర్లు | |
| రామప్ప ఇటుకల ప్రత్యేకత | |
| రామప్ప గుడికి లభించిన ప్రత్యేక గుర్తింపు | |

SCERT TELANGANA

## ఆ) కింది పేరాను చదువండి. ప్రశ్నలకు జవాబులను రాయండి.

భద్రాచలం తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉంది. ఇది ఒక పుణ్యక్షేత్రం. శ్రీరాముని భక్తుడైన కంచెర్ల గోపన్న 1645–1680 మధ్య కాలంలో ఇక్కడ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం కట్టించాడు. కంచెర్ల గోపన్నను 'రామదాసు' అని పిలుస్తారు. గోల్కొండ నవాబు అబుల్‌హసన్ తానీషా కాలంలో గోపన్న ఈ గుడిని కట్టించాడు. భద్రాచల ప్రాంతానికి గోపన్న తహశీల్దారుగా ఉండేవాడు. భద్రాచలం 'గోదావరి' నది ఒడ్డున ఉంది. కంచెర్ల గోపన్న గొప్పకవి. తనకు ఎంతో ఇష్టమైన శ్రీరామునిపై ఎన్నో కీర్తనలు రాశాడు. వాటిని 'రామదాసు కీర్తనలు' అంటారు. అంతేకాక ఆయన ఎంతో ప్రసిద్ధమైన 'దాశరథి శతకాన్ని' రచించాడు. భద్రాచలంలో ప్రతి సంవత్సరం 'శ్రీరామ నవమి' పండుగరోజు ఎంతో వైభవంగా 'సీతారామకళ్యాణం' ఇక్కడ జరుగుతుంది. ఈ ఉత్సవానికి లక్షలాదిమంది ప్రజలు తరలివస్తారు.

1) భద్రాచలం పుణ్యక్షేత్రం ఎక్కడ ఉంది?

_______________

2) శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని ఎవరు కట్టించారు?

_______________

3) కంచెర్ల గోపన్న ఏ పేరుతో ప్రసిద్ధుడు?

_______________

4) రామదాసు రచించిన శతకం పేరేమిటి?

_______________

5) భద్రాచలంలో సీతారామ కళ్యాణం ఏరోజు జరుగుతుంది?

_______________

# III సొంతంగా రాయడం

## అ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1) రామప్ప గుడికి ఆ పేరు ఎందుకు వచ్చింది?

2) రామప్ప గుడిలోని కొన్ని ప్రముఖ శిల్పాల గురించి రాయండి.

3) రామప్ప గుడి ఆవరణలో ఉన్న నంది ప్రత్యేకత ఏమిటి?

SCERT TELANGANA

## IV సృజనాత్మకత

**అ) కింది గేయాన్ని పొడిగించండి.**

రామప్ప గుడి చూడు - వెన్నెల్లో వెన్నెలా
ఆనందం మది నిండు - వెన్నెల్లో వెన్నెలా
రేచర్ల రుద్రుడంట - వెన్నెల్లో వెన్నెలా

______________________________

______________________________

______________________________

## V పదజాలం


**అ) కింద ఇచ్చిన పదాలలో మరొక పదం దాగి ఉంది. దానిని గుర్తించి రాయండి.**

1) సవరం ____________ 2) మరణం ____________
3) కాపురం ____________ 4) మమకారం ____________
5) గోదావరి ____________ 6) సందేశం ____________
7) సాయంకాలం ____________ 8) వందనం ____________

**ఆ) ఇచ్చిన ఆధారాలతో 'గళ్ల నుడికట్టు' పూరించండి.**

**అడ్డం :**

1) ఒక పండు పేరు
4) నిద్రలో వచ్చేది
6) చేపలు పట్టేందుకు ఉపయోగపడేది
7) నమస్కారాన్ని ఇలా కూడ అంటారు
8) పాటకు ఇది ముఖ్యం
9) ఆంగ్లంలో ఒక నెల పేరు




SCERT TELANGANA

**నిలువు :**

1) బలపంతో దీనిపై రాస్తాము

2) స్నానానికి ఇది అవసరం

3) 'బయట' కానిది

5) కారం కారం ఉండే మసాలా దినుసు

6) 'తోట'కు మరో పేరు

## VI భాషను గురించి తెలుసుకుందాం

### అ) కింది వాక్యాలను విడదీసి రెండు వాక్యాలుగా రాయండి.

ఉదా: ఇందు పాఠం విని, అర్థం చేసుకొన్నది.

ఇందు పాఠం విన్నది. ఇందు అర్థం చేసుకొన్నది.

1) స్వాతి బొమ్మగీసి, రంగులు వేసింది.

2) అరుణ ఇంటికి వెళ్లి, అన్నం తిన్నది.

3) హర్ష దుకాణానికి పోయి, చక్కెర తెచ్చింది.

4) నితిన్ పుస్తకం తీసి, పద్యం చదివాడు.

5) మేరి పాలు తాగి, ఆటలు ఆడుకొన్నది.

### ఆ) కింది రెండు వాక్యాలను కలిపి ఒకే వాక్యంగా రాయండి.

ఉదా: యూసుఫ్ మసీదు వెళ్లాడు. యూసుఫ్ ప్రార్థన చేశాడు.

యూసుఫ్ మసీదు వెళ్లి, ప్రార్థన చేశాడు.

1) అనూష బడికి వచ్చింది. అనూష బాగా చదువుకొన్నది.

SCERT TELANGANA

2) వైశాలి హైదరాబాద్ వచ్చింది. వైశాలి 'జూ' చూసింది.

3) అలేఖ్య అన్నం తిన్నది. అలేఖ్య కొద్దిసేపు ఆడుకొన్నది.

4) రహమత్ దుకాణానికి వెళ్లాడు. రహమత్ పుస్తకాల సంచి కొన్నాడు.

5) విజయ సినిమా చూసింది. విజయ ఎంతో ఆనందపడ్డది.

## VII ప్రాజెక్టుపని

**తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల పేర్లు, అవి ఎక్కడ ఉన్నాయో పట్టిక తయారుచేయండి. తరగతి గదిలో ప్రదర్శించండి.**

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | 'రామప్ప' గురించి సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | పాఠం ఆధారంగా పట్టిక పూరించగలను. పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 3) | ప్రశ్నలకు సొంతమాటల్లో జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 4) | గేయాన్ని పొడిగించగలను. | ఔను / కాదు |
| 5) | గళ్ళ నుడికట్టును పూరించగలను. పదంలో దాగి ఉన్న మరొక పదం గుర్తించగలను. | ఔను / కాదు |
| 6) | వాక్యాలను విడదీసి, కలిపి రాయగలను. | ఔను / కాదు |

**మంచి మాట**

పురాతన కట్టడాలు, కోటలు, దేవాలయాలు మన సంస్కృతికి చిహ్నాలు మన ఔన్నత్యానికి ప్రతీకలు. వాటిని కాపాడుకోవడం మన బాధ్యత.

SCERT TELANGANA

# 10. శిబి చక్రవర్తి

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.



**ప్రశ్నలకు జవాబులు చెప్పండి**

* బొమ్మను చూడండి. బొమ్మలో ఎవరెవరు ఉన్నారు?
* ఏమి చేస్తున్నారు?
* మనం ఇతరులకు ఎందుకు సహాయం చేయాలి?



**విద్యార్థులకు సూచనలు**

☞ పాఠంలోని బొమ్మలు చూడండి. మాట్లాడండి.

☞ మీ ఉపాధ్యాయిని పాఠం చదువుతున్నప్పుడు జాగ్రత్తగా వినండి.

☞ పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.

☞ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులనుగాని, ఉపాధ్యాయులనుగాని అడుగండి. లేదా 'పదాలు-అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2022-23

శిబి గొప్ప చక్రవర్తి. ఆపదలో ఉన్నవారికి సాయం చేయడంలో ఆయనకు ఆయనే సాటి. శిబి ఔదార్యాన్ని దానశీలతను ప్రజలందరు ప్రశంసిస్తున్నారు. ఈ వార్త ఇంద్రుని వరకు వెళ్ళింది. ఆయన శిబి చక్రవర్తి ఔదార్యాన్ని పరీక్షిద్దామనుకున్నాడు.

ఒకరోజు యజ్ఞవేదిక మీద శిబి చక్రవర్తి కూర్చుని ఉన్నాడు. ఆయన ఒడిలో ఒక పావురం వచ్చి వాలింది. అది భయంతో కలవరపడుతోంది. "మహారాజా! రక్షించు! నన్ను ఒక డేగ వెంటాడుతున్నది. నన్ను చంపితినాలని చూస్తోంది. దానిబారి నుండి నన్ను కాపాడండి" అని దీనంగా మానవ భాషలో వేడుకుంది.

శిబి పావురాన్ని ప్రేమగా నిమురుతూ "నిన్ను కాపాడే బాధ్యత నాది. నీకు ఎవరి నుంచి ప్రమాదం రాదు. అని హామీ ఇచ్చాడు. పావురం మనసు కుదుటపడింది. అంతలో అక్కడికి డేగ రానే వచ్చింది. రాజుగారి ఎదురుగా ఎత్తయిన చోట వాలింది. అది కూడా మానవ భాషలో "మహారాజా! ఈ పావురం నా ఆహారం. తప్పించుకొని వచ్చి మిమ్మల్ని చేరింది. దయతో దాన్ని నాకు వదిలిపెట్టండి" అంది. రాజు గారికి సభలో ఉన్న వారందరికీ ఈ రెండూ మనుషుల్లా మాట్లాడడం ఆశ్చర్యం కలిగించింది.

"నేను కాపాడుతానని ఈ పావురానికి మాట ఇచ్చాను. ఆడిన మాట తప్పను. అయినా నీకు మాత్రం అంత పట్టుదల ఎందుకు? దీన్ని వదిలి మరో ఆహారం వెతుక్కో" అన్నాడు శిబి చక్రవర్తి.

"రాజా! నీవు ధర్మం తెలిసిన వాడవు. న్యాయంగా ఆలోచించు. నేను ఆకలితో నకనకలాడుతున్నాను. ఈ పావురం దొరికినట్లే దొరికి తప్పించుకొని పారిపోయి నీ దగ్గరకు వచ్చింది. నా నోటి ముందరి ఆహారం తీసివేయడం ధర్మం కాదు. ఇప్పుడు ఈ ఆహారం లేకపోతే నేను ఆకలిబాధతో మరణిస్తాను. అది నీకు ధర్మమా?" అంది డేగ.

డేగ మాటలకు రాజుతో సహా సభలోని వారంతా ఆశ్చర్యపోయారు. శిబి చక్రవర్తి ఆశ్చర్యం నుంచి తేరుకుంటూ "ఓ శ్యేన రాజమా! శరణన్న వారిని రక్షించడం రాజధర్మం. నీ ఆకలిబాధ తీరడానికి ఏ ఆహారం కావాలో చెప్పు. నువ్వు కోరిన ఆహారం నీకు ఇస్తాను. ఈ పావురాన్ని మాత్రం వదిలిపెట్టు" అన్నాడు.

"నేను కోరిన ఏ ఆహారమైనా ఇస్తారా?" అని గట్టిగా అడిగింది డేగ.

"ఎటువంటి సంకోచం లేకుండా అడుగు. తప్పక ఇస్తాను" అన్నాడు శిబిచక్రవర్తి.


SCERT TELANGANA

అలాగైతే రాజా! నీ శరీరంలో ఈ పావురం బరువుకు సమానమైన మాంసాన్ని కోసి నాకివ్వు" అంది డేగ.

'శిబి చక్రవర్తి నవ్వుతూ అలాగే నీకు కావాల్సింది నా మాంసమేకదా' అని అప్పటికప్పుడు ఒక కత్తి, త్రాసు తెప్పించాడు. సభలోని వారందరూ నిశ్చేష్టులయ్యారు. శిబి చక్రవర్తి పదునైన కత్తితో తన శరీరం నుంచి మాంసాన్ని కోసి త్రాసులో వేశాడు. పావురం బరువుకు సరికాలేదు. మరికొంత మాంసం కోసివేశాడు. ఊహు! అప్పుడూ సరిపోలేదు. మరికొంత జోడించాడు. ప్రయోజనం లేకపోయింది. అది చూడలేక సభలోని వారంతా కళ్ళు మూసుకున్నారు.

మరికొంత వేశాడు. అయినా పావురం బరువుతో సరితూగలేదు. రాజుగారి శరీరం రక్తం ఓడుతుంది. చివరికి తానే వెళ్ళి త్రాసు పళ్ళెంలో కూర్చున్నాడు. తనను తానే డేగకు ఆహారంగా సమర్పించుకున్నాడు.

అప్పుడు ఇంద్రుడు, అగ్నిదేవుడు ప్రత్యక్షమయ్యారు. "రాజా! నీ దానగుణం నిరుపమానమైనది. నీవంటి ఉత్తముడు ఇంతవరకు ఈ భూమ్మీద పుట్టలేదు. నీ ఔదార్యాన్ని పరీక్షించడానికి నేను డేగగా, అగ్నిదేవుడు పావురంగా వచ్చాం. నీ కీర్తి చిరస్థాయిగా నిలిచిపోతుంది." అని ఆశీర్వదించాడు ఇంద్రుడు. శిబి చక్రవర్తికి మళ్ళీ మునుపటి రూపం వచ్చింది. శిబిచక్రవర్తి వారికి కృతజ్ఞతలు తెలియజేశాడు. అప్పటికీ ఇప్పటికీ దానం విషయంలో శిబిచక్రవర్తికి సాటివచ్చేవారు లేరు.



SCERT TELANGANA

# భాషాసామర్థ్యాల సాధన

## I వినడం-ఆలోచించి మాట్లాడడం

అ) పాఠంలో కథ ఎవరి గురించి ఉన్నది? ఆయన గొప్పదనం ఏమిటి?

ఆ) శిబిచక్రవర్తి కథను సొంతమాటల్లో చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) పాఠం చదువండి. కింది మాటలు ఎవరు ఎవరితో ఎందుకు అన్నారో రాయండి.

1) "నన్ను చంపి తినాలని చూస్తోంది. దాని బారి నుండి నన్ను కాపాడండి"

_______________

2) రాజా! నీవు ధర్మం తెలిసినవాడవు. న్యాయంగా ఆలోచించు.

_______________

3) నీకు కావల్సింది నా మాంసమే కదా!

_______________

4) నీవంటి ఉత్తముడు ఈ భూమ్మీద పుట్టలేదు.

_______________

5) 'నీ కీర్తి చిరస్థాయిగా నిలిచిపోతుంది' అని ఆశీర్వదించాడు.

_______________

ఆ) కింది పేరాను చదువండి.

ఇరా సింఘాల్ ఉత్తర ప్రదేశ్‌లోని మీరట్‌లో పుట్టింది. పుట్టుకతోనే ఇరాకు వెన్నెముక లోపం. నిటారుగా నిలబడనివ్వక ఒక పక్కకు వంగి నడవాల్సిన పరిస్థితి. చేతులనూ స్వేచ్ఛగా ఆడించలేని దుస్థితి. అయినా పట్టుదలతో చదువుకుంది. ఇంజనీరింగ్ చదివింది. స్పానిష్ బోధించింది. వాటితో తృప్తిపడక సివిల్స్‌పై దృష్టి పెట్టింది. మొదటి ప్రయత్నంలోనే ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారిగా ఎన్నికైంది. ఆ తర్వాత సివిల్ సర్వీసు పరీక్ష ఐఏఎస్‌లో అగ్రగామిగా మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని అందుకున్నది. దివ్యాంగురాలైన ఆమె ఎంతో మందికి ప్రేరణ. ఇరా సింఘాల్ ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకం.

SCERT TELANGANA

**ముందు పేజీలోని పేరా ఆధారంగా కింది ఖాళీలను పూరించండి.**

1) ________________ ఉత్తర ప్రదేశ్‌లోని మీరట్‌లో పుట్టింది.

2) చేతులనూ స్వేచ్ఛగా ________________ దుస్థితి.

3) మొదటి ప్రయత్నంలోనే ________________ ఎన్నికైనది.

4) ఐఏఎస్‌లో ________________ అందుకున్నది.

5) ________________ ఆమె ఎంతో మందికి ప్రేరణ.

## III సొంతంగా రాయడం

**అ) కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.**

1) పావురం శిబి చక్రవర్తిని ఏమని వేడుకుంది?

2) సభలో ఉన్న వారికి ఆశ్చర్యం కలుగడానికి కారణం ఏమిటి?

3) దానగుణంలో శిబి చక్రవర్తికి సాటివచ్చేవారు లేరని ఎందుకు అంటారు?

## IV సృజనాత్మకత

**అ) పాఠంలోని 2, 3, 5 పేరాల ఆధారంగా శిబి చక్రవర్తి, పావురం, డేగలకు మధ్య జరిగిన సంఘటనను సంభాషణల రూపంలో రాయండి.**

పావురం : "మహారాజా! రక్షించు నన్ను డేగ వెంటాడుతోంది. చంపి తినాలని చూస్తోంది.

శిబి చక్రవర్తి : నిన్ను కాపాడే బాధ్యత నాది. నీకు ఎవరి నుండి ప్రమాదం రాదు.

డేగ : ________________________________

శిబి చక్రవర్తి : ________________________________

డేగ : ________________________________

SCERT TELANGANA

## V పదజాలం

**అ) కింద ఇచ్చిన వాక్యాలను చదువండి. ఇవి ఎటు నుంచి చదివినా ఒకే విధంగా ఉంటాయి. ఇలాంటి వాక్యాలను మరికొన్ని రాయండి.**

1) రా నాయనా రా
2) మీసాల సామీ
3) వినమని మనవి
4) మందార దామం
5) కారు ఇరుకా
6) ____________________
7) ____________________
8) ____________________
9) ____________________
10) ____________________

**ఆ) కింది పదాలకు ముందు 'అ' కలిపి రాయండి. అవి వ్యతిరేకార్థక పదాలుగా మారుతాయి. ఇలాంటివి మరికొన్ని పదాలను రాయండి.**

ఉదా: సంతృప్తి × అసంతృప్తి

1) ధైర్యం × ____________
2) ప్రధానం × ____________
3) ధర్మం × ____________
4) సత్యం × ____________
5) సాధ్యం × ____________

**ఇ) ఇచ్చిన పదానికి సరియైన అర్థం ఇచ్చే పదం కింద గీత గీయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా: జోడించు | : | <u>చేర్చు</u> | కూర్చు | మార్చు |
| 1) దానశీలత | : | నిదానం | ప్రధానం | దానగుణం |
| 2) కాపాడు | : | రక్షించు | భక్షించు | శిక్షించు |
| 3) ధర్మం | : | అన్యాయం | న్యాయం | సహాయం |
| 4) ఆపద | : | ఉపాయం | అపాయం | మాయం |
| 5) మరణం | : | చావు | గోవు | పావు |

SCERT TELANGANA

## ఈ) కింది పదాలకు అర్థాలు రాయండి. ఆ పదాలతో సొంతవాక్యాలను రాయండి.

1) సాటి = ______________________

2) ఔదార్యం = ______________________

3) ప్రమాదం = ______________________

4) రక్షించు = ______________________

## VI భాషను గురించి తెలుసుకుందాం

### అ) కింది వాక్యాలను చదవండి. గీత గీసిన అక్షరాలను, పదాలను గమనించండి.

1) బడిలో పిల్లలు ఆడుతున్నారు.

2) పాలతో పాయసం చేస్తారు.

3) రాజు కోసం ప్రజ్ఞ బొమ్మలు తెచ్చింది.

4) శివ గురించి వాళ్ళ అమ్మ బడికి వెళ్ళింది.

5) సీతకు మాధవి సహాయం చేసింది.

6) హనుమంతుడు రాముని యొక్క దూతగా లంకకు వెళ్ళాడు.

పై వాక్యాలలో గీత గీసిన అక్షరాలను, పదాలను గమనించారు కదా! ఇవి లేకుంటే వాక్యాలు పూర్తి అర్థాన్ని ఇవ్వడం లేదు కదా! అంటే ఇవి వాక్యంలో పదాల మధ్య సంబంధాన్ని ఏర్పరుస్తున్నాయి. ఇలాంటి అక్షరాలను, పదాలను 'విభక్తి ప్రత్యయాలు' అంటారు.

### ఆ) కింది వాక్యాలు చదవండి. విభక్తి ప్రత్యయాల కింద గీత గీయండి.

1) నిఖిల్ వాళ్ళ పెద్దమ్మతో ఊరికి పోయాడు.

2) తొలి కోడి కూతతో మేల్కొనాలి.

3) అనారోగ్యం వల్ల అనేక ఇబ్బందులు వస్తాయి.

4) క్రికెట్ గురించి నీకు తెలిసిన విషయాలు చెప్పు.

5) ముగ్గులలో గొబ్బిళ్ళు పెడతారు.

SCERT TELANGANA

## VII ప్రాజెక్టుపని

మీ పాఠశాల గ్రంథాలయంలో గాని, మీ పెద్దవారి ద్వారా గానీ త్యాగనిరతి గల శిబి చక్రవర్తి వంటి వారి కథను సేకరించి రాయండి.

తరగతి గదిలో వినిపించండి / ప్రదర్శించండి.

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | శిబి చక్రవర్తి కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | పాఠం ఆధారంగా ఎవరు ఎవరితో అన్నారో రాయగలను ఖాళీలను పూరించగలను. | ఔను / కాదు |
| 3) | శిబి చక్రవర్తి గొప్పతనం గురించి సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4) | కథను సంభాషణ రూపంలో రాయగలను. | ఔను / కాదు |
| 5) | వ్యతిరేక పదాలను రాయగలను. | ఔను / కాదు |
| 6) | విభక్తి ప్రత్యయాలను గుర్తించగలను. | ఔను / కాదు |

### మంచి మాట

గుణానికి మనకంటే ఎక్కువ ఉన్నవారితో పోల్చుకోవాలి.
ధనానికి మనకంటే తక్కువ ఉన్నవారితో పోల్చుకోవాలి.

SCERT TELANGANA

# పదాలు - అర్థాలు

### అ

అభిమానం = ప్రేమ, ఆప్యాయత

అలమటించడం = బాధపడడం

అల్పుడు = నీచుడు, చెడ్డవాడు

### ఆ

ఆడంబరం = దర్పం, పటాటోపం

ఆదరణ = గౌరవం

ఆపద = అపాయం, పెద్ద కష్టం

ఆరితేరడం = నైపుణ్యం సాధించడం

ఆలయం = గుడి

ఆశ్చర్యం = అచ్చెరువు, అబ్బురం

ఆశీర్వదించు = దీవించు

ఆసక్తి = కుతూహలం, కోరిక

### ఉ

ఉజ్జ్వలం = ప్రకాశం

ఉత్సాహం = సంతోషము, కోరిక

ఉబలాటం = మిక్కిలి ఆసక్తి, ఉత్సాహం

ఉర్వి = భూమి

### ఏ

ఏకత్వం = ఒకటిగా ఉండుట

### ఔ

ఔదార్యం = దానగుణం, ఉదారత

### క

కనకం = బంగారం

కనువిప్పు = తెలుసుకోవడం

కలవరం = ఆందోళన

కల్ల = అబద్ధం

కాపురం = నివాసం

కాలుష్యం = చెడిపోవడం, పాడైపోవడం, హానికర పదార్థాలు చేరడం ద్వారా గాలి, నీరు పరిసరాలలోని స్వచ్ఛత దెబ్బతినడం

కీర్తి = మంచిపేరు, ఖ్యాతి, యశము

కూరిమి = స్నేహం

### గ

గిరాకీ = ఎక్కువ కొనుగోళ్ళు, వినియోగదారుల ఆసక్తి

### చ

చక్రవర్తి = రారాజు, సార్వభౌముడు

చిరస్థాయి = కలకాలం, ఎల్లప్పుడూ

చైతన్యం = తెలివి, ప్రాణము

SCERT TELANGANA

**జ**

జనం = ప్రజలు

జనావాసాలు = జనం నివసించే ప్రదేశాలు

జ్ఞానోదయం = జ్ఞానాన్ని పొందడం

జీవనోపాధి = బ్రతుకుతెరువు, జరుగుబాటు, జీవనాధారము

**త**

తండోపతండంబు = ఎక్కువగా

త్వరగ = వేగంగా, తొందరగా

త్రాసు = తక్కెడ, తరాజు

తెప్పలుగ = విస్తారంగా

తెరగు = మార్గము

తెల్లము = స్పష్టము

త్రివర్ణపతాకం = మూడు రంగుల జండా

**ద**

దానశీలత = దానం ఇచ్చే స్వభావం

దీనంగా = దైన్యంగా

ద్రోహం = మోసం

**ధ**

ధర్మం = పుణ్యం, న్యాయం

**న**

నిక్కము = నిజము

నిర్మలం = మలినంలేనిది, స్వచ్ఛమైన

నిరుపమానం = పోల్చలేనంతగా

నివ్వెరపోవడం = ఆశ్చర్యపోవడం

నేరము = తప్పు

**ప**

పరివారం = రక్షణ దళం, సేన

ప్రత్యక్షం = సాక్షాత్కారం

ప్రసిద్ధి = ఖ్యాతి, కీర్తి

ప్రయోజనం = లాభం, ఫలం

పాతివేసి = తొలగించి / పూడ్చిపెట్టి

ప్రాంగణం = ఆవరణ

పురాతనం = పాత

**బ**

బంధువులు = చుట్టాలు

**భ**

భిన్నత్వం = వ్యత్యాసం, భేదము

**మ**

మండిపడడం = కోప్పడడం

మనుగడ = జీవనం

మిన్నకుండిపోవడం = మౌనంగా ఉండడం

మురియు = సంతోషపడు

మురిసిపోవడం = సంతోషించడం, ఆనందించడం

మేలు = మంచి

SCERT TELANGANA

## ర

| | | |
|---|---|---|
| రంజిల్లుట | = | సంతోషించుట |
| రహి | = | ఆనందం |

## ల

| | | |
|---|---|---|
| లోకోపకారం | = | ప్రజలకు మేలు చేయడం |

## వ

| | | |
|---|---|---|
| వర్తమానం | = | సమాచారం, కబురు, నడుస్తున్న కాలం |
| వ్యర్థాలు | = | ఉత్పత్తి క్రమంలో నిరుపయోగంగా మిగిలిన చెత్త (ద్రవ, ఘన) |
| వారసత్వం | = | ఒక తరం నుండి ఇంకొక తరానికి వచ్చేది |
| విక్రయ కేంద్రం | = | అమ్మకం జరుగు ప్రదేశం (దుకాణం) |
| విద్య | = | చదువు |
| విబుధులు | = | పండితులు |
| విరసంబైన | = | చెడిపోయిన |
| విశిష్ట | = | మిక్కిలి శిష్టమైనది |

## శ

| | | |
|---|---|---|
| శతాబ్దం | = | వంద సంవత్సరాల కాలం |
| శరణు | = | కాపాడమని కోరడం |
| శిల్పి | = | బొమ్మలు చెక్కేవాడు |
| శ్యేనం | = | డేగ |

## స

| | | |
|---|---|---|
| సజ్జనుడు | = | మంచివాడు |
| సత్కథలు | = | మంచి కథలు |
| సమైక్య | = | కలిసి ఉండటం |
| సరికొత్త | = | నూతనం |
| సరితూగు | = | సమానమగు, సరిపోవు |
| సహకరించు | = | తోడ్పడు, సాయపడు |
| సాధించగ | = | నెరవేర్చగ, సమకూర్చగ |
| సాటి | = | పోలిక, ఉపమానం |
| సాయం | = | సహాయం |
| సార్థకం | = | వినియోగం |
| సుడులు | = | బాధలు |
| సుమతీ | = | మంచి బుద్ధి కలవాడా! |
| సంకోచం | = | భయం, గాబరా |
| సంతసం | = | సంతోషం |
| సందర్శన | = | చక్కగా చూచుట / దర్శనం |
| సందేశం | = | ముఖ్యవిషయం |
| సంపద | = | ధనం |
| సంస్కృతి | = | నాగరికత |
| సౌభాగ్యం | = | ఐశ్వర్యం, కలిమి, సంపద |
| స్వల్ప విరామం | = | చిన్నపాటి విశ్రాంతి సమయం |

## హ

| | | |
|---|---|---|
| హుషారు | = | జాగ్రత్తగా, తెలివిగా |

## క్ష

| | | |
|---|---|---|
| క్షీణించడం | = | పాడైపోవడం, నశించడం |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2022-23